జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 07 విశాఖపట్నం బుధవారం 30 ఆగష్టు 2023 8 పేజీలు వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

## కౌలు రైతులకు...

# ప్రభుత్వం పెద్దపీట

### సాగు హక్కు పత్రాల అందజేత



అమరావతి, : రైతులకు అందించే అన్ని సంక్షేమ పథకాల ఫలాలను కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంట సాగుదారు హక్కు చట్టం-2019 ద్వారా రైతులతో సమానంగా సంక్షేమ పథకాలు, రాయితీలు అందిస్తోంది. ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలను జారీ చేసి రికార్డు సృష్టించింది. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కౌలు రైతులకు సైతం కొండంత అండగా నిలుస్తోంది.రైతులకు అందించే అన్ని సంక్షేమ పథకాల ఫలాలను కౌలు రైతులకు కూడా అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యంలో భూమి యాజమాన్య హక్కులకు భంగం కలగకుండా కౌలుదారునికి నిర్ణీత కాల వ్యవధిలో పండిన పంటలపై మాత్రమే హక్కు కల్పిస్తూ 'పంట సాగుదారు హక్కు చట్టం-2019'ను తీసుకువచ్చింది. సీఎం జగన్ తీసుకువచ్చిన ఈ చట్టం కౌలు రైతుల పాలిట వరంగా మారింది. చట్టం కల్పించిన భరోసాతో భూ యజమానులు కౌలుకు ఇచ్చేందుకు ధైర్యంగా ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కౌలు రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందనే విమర్శలున్నాయి. కంటి తుడుపుగా గ్రామంలో తమ అనుయాయులకు ఒకరిద్దరికి కౌలుకార్డులు మంజూరు చేసి మమ అనిపించారనే ఆరోణలున్నాయి. అయితే వైకాపా ప్రభుత్వం అధకారంలోకి వచ్చాక కౌలు రైతుల దశ మారింది. భూమి లేని సన్న చిన్నకారు నిరుపేద రైతులకు, దేవదాయ భూములు సాగు చేసుకునే రైతులకు సైతం పంట సాగుదారు హక్కు పత్రాలు జారీ చేసి వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఈ మేరకు రైతు భరోసా కేంద్రాల్లో కౌలు రైతు గుర్తింపు గ్రామ సభలను నిర్వహించి దరఖాస్తులు స్వీకరించింది. రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన కౌలుదారులకు పంట సాగుదారు హక్కు పత్రాన్ని అందజేశారు. దీంతో రాష్ట్రంలో ఏ ఈ ఏడాది అత్యధికంగా 7.7 లక్షల మంది కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలను జారీ చేసి సరికొత్త రికార్డు సృష్టించింది.

# పొత్తుల రాఖీ కట్టేదెప్పుడు..?

## చంద్రబాబు సంచలన వ్యాఖ్యల వెనుక ఆంతర్యమిదేనా..?



అమరావతి: సమయం లేదు మిత్రమా.. శరణమా.. రణమా.. ఇది బాలకృష్ణ సినిమాలోని డైలాగ్.. కానీ, ఇప్పుడు ఇదే డైలాగ్ సూటయ్యే విధంగా.. రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎన్నికలు దగ్గరపడుతుండటంతో సమయం లేదు మిత్రమా అంటూ.. పొత్తుల కోసం సంప్రదింపులు చేస్తున్నాయి.. పొత్తు పొడిస్తే ఓకే లేకుంటే రణమే అంటూ ముందుకు సాగుతున్నాయ్.. మరో మూడు నెలల్లో తెలంగాణలో.. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలతో పాటు.. ఏపీలో ఎన్నికలు.. దీంతో ఇటు తెలంగాణ.. అటు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హీటు పుట్టిస్తున్నాయి.. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సైతం స్పీడు పెంచారు. ఏపీలో ఎలాగైనా అధికారంలోకి రావాలని ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. అంతే కాకుండా తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై కూడా ఆయన ఫోకస్ చేశారు. అయితే, ఏపీలో జనసేనతోపాటు బీజేపీ..? లేక మరేదైనా పార్టీతో జట్టు కట్టాలా అనే వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో ఏపీలో పరిస్థితులను అంచనా వేస్తూ.. బీజేపీ అగ్రనేతలతో కూడా బాబు భేటీ అవుతుండటం రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదల కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. అక్కడ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి కూడా ఉన్నారు. దీంతో టీడీపీ.. బీజేపీ మధ్య పొత్తు పొడుస్తున్నట్లు వార్తలొచ్చాయ్.. ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొత్తులకు తాము సానుకూలమేన ంటూ తేల్చేసిన చంద్రబాబు.. ఎవరితోనైనా పొత్తులకు ఆస్కారం ఉంటుందంటూ పేర్కొన్నారు.పొత్తు ఎవరితో అనేది ఎన్నికల సమయంలో మీకే తెలుస్తుందంటూ ఓ క్లారిటీ కూడా ఇచ్చారు. మంగళవారం చంద్రబాబు మాట్లాడుతూ.. పొత్తులు టీడీపీకి కొత్త కాదు.. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, %చీణూ% ఎన్నో చూశాం.. ఏపీని పునర్నిర్మాణం చేసే క్రమంలో కేంద్రంతో ఉన్న ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి.. ప్రత్యేక హోదా కోసమే ఎన్డీఏ నుంచి బయటకు వచ్చామంటూ తెలిపారు. అంతేకాకుండా తెలంగాణలో పోటీపై కూడా చంద్రబాబు మాట్లాడారు. దీనిపై కమిటీ వేశామంటూ తెలిపారు. తెలంగాణలో బీజేపీతో పొత్తు గురించి మాట్లాడుతూ.. సమయం మించిపోయిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరో విషయం కూడా మాట్లాడారు. ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందంటూ చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఎన్నికల వేళ ఎట్టకేలకు...

# వంట గ్యాస్ ధర రూ.200 తగ్గింపు



న్యూ ఢిల్లీ : అయిదు రాష్ట్రాలకు త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో వంట గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించేందుకు కేంద కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. అయిదే ఈ తగ్గింపు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు 700లకే ఇవ్వాలని నిర్ణయించింది.. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా బిపిఎల్ లబ్దిదారులు పొందిన గ్యాస్ కనెక్షన్ లపై మాత్రమే కొంత సబ్సిడీ ఇవ్వాలని క్యాబినేట్ నిర్ణయం తీసుకుంది.. సిలిండర్ పై రూ 200 సబ్సిడీ సెప్టెంబర్ ఒకటో తేది నుంచి పొందనున్నారు.. ప్రస్తుతం మార్కెట్ ధర 1150 ఉండగా, రూ 250 సబ్సిడీతో సరఫరా చేస్తున్నారు.. కేంద్రం తాజా నిర్ణయంతో ఉజ్వల్ లబ్ధిదారులకు ఇకపై రూ.700లకే సిలిండర్ లభించనుంది. ఇక సాధారణ గృహ వినియోగ గ్యాస్ ధరలో కూడా రూ.200 తగ్గించింది..దీంతో గ్యాస్ సిలిండర్ 950 కు లభించనుంది.. ఇది ఇలా ఉంటే కొత్త విధానం ప్రకారం నాలుగు ప్రభుత్వ రంగ గ్యాస్ కంపెనీలు ప్రతి నెల గ్యాస్ ధరను మార్కెట్ ఆధారంగా తగ్గించడమో, పెంచడమో చేస్తున్నాయి.. ఈ విధానం అమలు అయిన తర్వాత ఇప్పటి వరకు గ్యాస్ ధర ఒక్కసారి కూడా తగ్గలేదు.. ఒకప్పుడు రూ 400లకే లభించే గ్యాస్ సిలెండర్ ఇప్పుడు ఏకంగా 1150కి చేరింది.. తగ్గించాలని గృహిణులు మొర పెట్టుకున్నా కేంద్రం మాత్ర కరుణ చూపడం లేదు..

గ్యాస్ కంపెనీలు మాత్రం యధాతథంగా నెల నెల ఎంతకొంత బాదుతూ లాభాలు గడిస్తున్నాయి.. అయితే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్యాస్ సిలిండర్ పై రూ.200 సబ్సిడీ ఇస్తున్నట్లు ప్రకటించింది.. ఈ ధరలు నేటి నుంచే అమలు కానున్నాయి.

# జమ్మూ కశ్మీర్‌కు కేంద్రపాలిత హెూదా శాశ్వతం కాదు..

### సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్రం



కేంద్ర ప్రభుత్వం సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌కు ఉన్నటువంటి కేంద్ర పాలిత హెూదా శాశ్వతం కాదని తెలిపింది. అయితే ఇందుకు సబంధించిన సమాచారాన్ని కూడా ఆగస్టు 31న ధర్మాసనం ముందు పెడతామని పేర్కొంది. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహెూదా పునురుద్ధరించేందుకు ఏదైనా కాల పరిమితి ఉందా.. అని సుప్రీం కోర్టు ప్రశ్నించగా.. ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా సమాధానం ఇచ్చింది. ఇక వివరాల్లోకి వెళ్తే ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలయ్యాయి. అయితే ఈ పిటీషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ కొనసాగించింది. ఈ సందర్భంగా వాదనలు విన్న చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యంగ ధర్మాసనం.. జమ్మూ కశ్మీర్‌లో ఉన్న ఎన్నికల ప్రజాస్వామ్యం చాలా ముఖ్యమైనదని తెలిపింది.




# ఫిషింగ్ హార్బర్‌లో టెన్షన్ టెన్షన్..

## కంటైనర్ టెర్మినల్ వద్ద నిలిచిపోయిన వందలాది వాహనాలు..



విశాఖపట్నం : ఫిషింగ్ హార్బర్ కంటైనర్ టెర్మినల్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. భూములు అప్పగించిన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ మత్స్యకారులు ఆందోళన చేపట్టారు. ధర్నాకు దిగి నినాదాలు చేశారు. దీంతో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. కంటైనర్ టెర్మినల్ ప్రవేశద్వారం ముంగిట పెద్ద సంఖ్యలో మత్యకారులు బైఠాయించారు. దీంతో కంటైనర్ల రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో.. ముందు జాగ్రత్తగా పోలీసులు మోహరించారు. కంటైనర్ నిర్మాణానికి.. భూమిలిచ్చిన మత్స్యకారులకు 60 గజాల ఇంటి స్థలం, లక్ష రూపాయల పరిహారం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే 20 ఏళ్లు అయినా ఇంత వరకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని మత్స్యకారులు నిరసనకు దిగారు. ధర్నా దృష్ట్యా కంటైనర్ టెర్మినల్‌కు వెళ్లే ప్రధాన మార్గాన్ని మార్గాన్ని పోలీసులు దిగ్బంధించారు. మత్స్యకారుల ఆందోళనకు టీడీపీ, సీఐటీయూ నేతలు మద్దతు తెలిపారు. దీంతో విశాఖలో మత్స్యకారుల ఆందోళన కొనసాగుతోంది. కంటైనర్ టర్మినల్ అవుట్ గేట్ దగ్గర ఉద్రికత్త నెలకొంది. రోడ్డుపై భైఠాయించిన మత్స్యకారులు సమస్యలు పరిష్కరించే వరకు ఒక్క వాహనం కూడా లోపలికి పంపేది లేదంటూ నిరసనకు దిగారు. దీంతో భారీగా కేంద్ర బలగాలు మోహరించాయి. లోడింగ్ అన్‌లోడింగ్ జరగకపోవడంతో కిలోమీటర్ల మేర కంటైనర్లు నిలిచిపోయాయి.

# గిడుగు వారి జయంతి సందర్భంగా స్థానిక సి.ఆర్. మీడియా అకాడమీ కార్యాలయంలో "మీడియాలో వాడుక భాష" పై సదస్సు

## సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు. 29: గిడుగు రామ్మూర్తి పంతులు గారి "వాడుక భాషోద్యమం" ఆంధ్ర సారస్వత వికాసానికి, విద్యా బోధనకు ఎంతగానో సహకరించిందని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. గిడుగు వారి జయంతి సందర్భంగా స్థానిక సి.ఆర్. మీడియా అకాడమీ కార్యాలయంలో "మీడియాలో వాడుక భాష" పై మంగళవారం జరిగిన సదస్సు కు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రాంధికం నుంచి వాడుక భాషలో బోధన తమ లాంటి ఏంతో మందికి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం కలిపించిందని ఆయన అన్నారు. వాడుక భాష పత్రికల వ్యాప్తికి, తద్వారా సమకాలీన అంశాల పై సమాచారం ప్రజలకు చేరువైందని ఆయన పేర్కొన్నారు. మాతృ భాషను ప్రోత్సహిస్తూనే, పాఠశాల విద్య నుంచి ఇంగ్లీష్ ను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి ప్రవేశ పెట్టారని ఆయన తెలిపారు. ప్రపంచ భాష గా కొనసాగుతోన్న ఇంగ్లీషు భాష నేర్చుకోవడం ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు మన పిల్లలు పోటీ పడే అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్పిస్తున్నారన్నారు. దీని పై పలువురు చేస్తోన్న వివాదస్పద వ్యాఖ్యలు వారి విజ్ఞతకే వదిలి ముందుకు పోవాలని ఆయన పిలుపునిచ్చారు. వాడుక భాష రూపంలో సరళమైన భావం ప్రజలకు అందించడం లో పత్రికలు కృషి చేయాలన్నారు. తెలుగు భాష వాడకంలో కొన్ని పత్రికలు వింత పోకడలు పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ ను "కొత్త పై వంతెన" అని రాయడం ద్వారా అయోమయానికి పాఠకులను గురిచేయ వద్దని ఆయన సూచించారు. వాడుక భాష వ్యాప్తితో తెలుగు సాహిత్యం వర్ధిల్లిందని, నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ అధ్యక్షులు వేడపాటి వెంకట్ అన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగు నిలిచే వుంటుందన్నారు. మాతృ భాష తో పాటు ఆంగ్లం పై పట్టు సాధించి ప్రపంచ పోటీలో పాల్గొనేందుకు ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రాష్ట్ర విద్యార్థులకు అవకాశం కల్పించారని అన్నారు. దీని పై వున్న అపోహలను విడనాడాలని ఆయన కోరారు. ఆంధ్ర ప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి. ఆర్ కృష్ణం రాజు మాట్లాడుతూ బ్రిటిష్ పాఠశాలల తనిఖీ అధికారి "ఈట్స్" తమ పరిశీలనలో పండితుల భాష లో బోధన వుండడం వల్ల విద్యార్థులు నష్టపోతోన్న సంగతి గమనించారని, దీని పరిష్కారానికి గిడుగు రామ్మూర్తి వారిని సంప్రదించారని తెలిపారు. అప్పటికే వ్యావహారిక భాషోద్యమ బాట పట్టిన 'గిడుగు' ను సంప్రదాయ కవిత్వ వాదులు తీవ్రంగా వ్యతిరేకించారని, అయినప్పటికీ ఆయన వెనుకంజ వేయలేదని ఆయన అన్నారు. తొలినాళ్లలో పత్రికలూ గ్రాంధిక భాషనే ఆశ్రయించాయని, 1980 దశకంలో పత్రికలు కూడా వ్యవహారిక భాషను అనుసరించాయన్నారు. సీనియర్ జర్నలిస్ట్ భండారు రాధా కృష్ణ మాట్లాడుతూ వ్యావహారిక భాష ఉద్యమం ఫలితంగా ఆంధ్ర సారస్వతం నవల, కథ, ఆధునిక కవిత్వం రూపంలో వర్ధిల్లిందని అన్నారు. సీనియర్ జర్నలిస్టు, మీడియా అకాడమీ మాజీ సభ్యులు నిమ్మరాజు చలపతి రావు మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవడంలో పత్రికలు ముందుండాలని పిలుపు నిచ్చారు. సమకాలీన వార్తా విశేషాలను జన సామాన్యానికి చేరవేసే తెలుగు పత్రికల పాఠకుల సంఖ్య తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రముఖ సినీ, టి.వి. దర్శకులు హృదయరాజ్ మాట్లాడుతూ, ప్రపంచంలోని "జ్ఞానం" గ్రంధాల నుంచి సామాన్యులకు చేరాలనే తలంపుతో గిడుగు వారు వ్యావహారిక భాషను ప్రవేశ పెట్టినట్లు తాము భావిస్తామన్నారు. లిపి వున్నపుడు మాత్రమే ఆదివాసీల భాషలు నిలుస్తాయని ఆయన భావించి సవర భాష కు లిపిని కనిపెట్టారన్నారు. శ్రీశ్రీ అంతర్జాతీయ సంస్థ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ మాటలు, పాటలు, ప్రచార సాధనాలు ద్వారా తెలుగు భాష వికాసానికి కృషి చేయాలని అన్నారు. తెలుగు సాంస్కృతి ని ప్రతిబింబించే పలు సేవా కార్యక్రమాలను తమ ఏ.పి.ఎన్.ఆర్.టి తో కలిసి నిర్వహించిన సంగతి ని గుర్తుచేశారు మలేషియా, దుబాయ్, థాయిలాండ్ వంటి దేశాల్లో తెలుగు సంస్కృతిని ప్రోత్సహించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మీడియా అకాడమి సెక్రెటరీ మామిడిపల్లి బాల గంగాధర్ తిలక్ మాట్లాడుతూ వాడుక భాషా ఉద్యమ నిర్మాతగా గిడుగు వారందించిన సేవలు అపూర్వమని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ తాళ్లూరి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ప్రస్తుత తరానికి గిడుగు వారి సేవలు తెలియ చెప్పాలని సూచించారు. వ్యావహారిక భాషను పత్రికల్లో తాపీ ధర్మా రావు ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రంలో భాషా కోవిదులైన డా.టేకుమళ్ల వెంకటప్పయ్య, కాళ్ళూరి వెంకట సుబ్బయ్య, అనంత హృదయ రాజ్, కత్తిమండ ప్రతాప్ కుమార్, అద్దంకి రాజా యోనా లను సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు సన్మానించారు.

## సరికొత్త టొయోటా రూమియన్ బుకింగ్స్ ప్రారంభం

గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి : టయోటా కిర్లోస్కర్ మోటర్, అధికారికంగా బుకింగ్‌ల ప్రారంభాన్ని, దాని తాజా ఆఫర్ పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ ధరలను ప్రకటించింది. దీనిని ఆగస్ట్ నెల ప్రారంభంలో విడుదల చేశారు, ఇది వినియోగదారుల నడుమ పూర్తి ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఆరు గ్రేడ్‌లలో అందుబాటులో ఉన్న ఈ అసాధారణమైన కొత్త కాంపాక్ట్ బి-ఎంపీవీ దాని సాటిలేని స్థలం, సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన, ప్రీమియం బాహ్య డిజైన్‌తో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని భావిస్తున్నారు. టీకేఎం యొక్క తాజా ఆఫర్ ఆకర్షణీయమైన ఎక్స్-షోరూమ్ ధరలలో రూ. 10,29,000 నుండి రూ. 13,68,000లో లభిస్తుంది.

## దేవినేని అవినాష్ చొరవతో ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తునికి ఆర్థిక ఉపశమనం



స్పెషల్ కరస్పాండెంట్,ప్రజాపాలన: ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్ కు చెందిన కొలుసు మోహనరావు కుమారుడు వెంకట కళ్యాణ్ గత కొంతకాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఉన్నాడు. అతనికి లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ జరుగవలసి ఉంది. అందుకు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించక ఇబ్బందిపడుతున్నారు. ఆ విషయం వైసిపి నాయకులు,తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్ దృష్టికి వచ్చింది.వెంటనే, అవినాష్ ఎంతో చొరవ తీసుకుని, వారి పరిస్థితిని గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి వివరించారు .ఆయన మానవతా దృక్పథంతో స్పందించి, తక్షణమే ఆపరేషన్ కు అవసరమైన రూ.33,50,000/- లను మంజూరు చేసారు. దేవినేని అవినాష్ విజయవాడ తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో, ఆ అనుమతి మంజూరు పత్రాన్ని లబ్ధిదారునకు అందజేయడం జరిగింది. నియోజకవర్గ ప్రజలకు నిత్యమూ అందుబాటులో ఉంటూ, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను సంబందిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కరిస్తున్న యువనాయకుడు దేవినేని అవినాష్ పై తూర్పు నియోజకవర్గ ప్రజలు ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు..

## టిడిపి ఎంపీ టికెట్ రేసులో సామకోటి



సత్య సాయి జిల్లా, ప్రజాపాలన,ఆగస్ట్ 29 : శ్రీ సత్య సాయి జిల్లా,హిందూపురం పార్లమెంట్ నుంచి సామకోటి ఆదినారాయణ బరిలో ఉన్నట్టు తెలుస్తోంది. సామకోటి ఆదినారాయణ ప్రతి ఊరు కలియ తిరుగుతూ మీకు నేను ఉన్నాను అంటూ బరోసా ఇస్తు ఏ ఆపద వచ్చిన 108 అయిన లేటుగా వస్తుందేమో గానీ సామకోటి మాత్రం ముందుగా నేనున్నాను అంటూ వచ్చి ప్రజలను ఆదుకునే ఆపద్బాంధవుడు . అలాగే భవిష్యత్తుకు గ్యారెంటీ లో తనదైన శైలిలో ప్రచారం చేస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ చేదోడు వాదోడుగా నిలుస్తు,జగన్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను నిలదీస్తూ పార్లమెంట్ పరిధిలో ఎవరికి ఏ అన్యాయం జరిగిన వారిని ఓదారుస్తూ సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు దూసుకెళ్తూ వారికి జరిగిన అన్యాయం గురించి ఎప్పటికీ అప్పుడు అధికారులకు తెలియజేస్తూన్నారు . యువగళంలో నారాలోకేష్ కి తమ బయోడేటా ఇచ్చి హిందూపురం పార్లమెంట్ నుంచి బీసీ సామజిక వర్గానికి ఎంపీ టికెట్ ఇవ్వ వలసినదిగా తెలియచేయడం జరిగింది.అలాగే మంగళగిరిలోని టిడిపి పార్టీ ఆఫీస్ లో చంద్రబాబు నాయుడుని కలిసి తమ బయోడేటా ఇచ్చి హిందూపురం పార్లమెంట్ నుంచి బీసీ సామజిక వర్గానికి టికెట్ కేటాయించ వలసినదిగా కోరడం అయినది చంద్రబాబు నాయుడు స్పందిస్తూ హిందూపురం పార్లమెంట్ నుంచి బీసీ సామజిక వర్గానికి ఇస్తే మీ బయోడేటా తప్పకుండా పరిశీలిస్తామ్మన్నారు.చంద్రబాబు నాయుడు 2024లో హిందూపురం పార్లమెంట్ నుంచి టికెట్ ఇస్తే గెలిచి మీకు బహుమతిగా ఇస్తానని తెలియచేయడం జరిగింది.

## అంతరించిపోతున్న మట్టి పాత్రలు.. ఆందోళన చెందుతున్న కుమ్మరిలు



శ్రీ సత్యసాయి జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి : మట్టితో కుండలు తయారు చేయడం భారతదేశంలో పురాతన కాలం నాటి హస్తకళ. నాగరికత ప్రారంభం నుంచి మట్టికుండల వాడకం ఎక్కువగా ఉండేది. ప్రత్యేకంగా కుమ్మరి తయారు చేసిన పాత్రలను ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో వినియోగిస్తుంటారు.వేసవికాలంలో కుండలు, కూజాలు దీపావళి సమయంలో మట్టి ప్రతిమలు, ప్రమీదలు తయారు చేసేవారు. పూల కుండీలతో పాటు ఇతర వంట పాత్రలను కూడా తయారు చేసేవారు. అప్పట్లో వీటికి గిరాకీ కూడా బాగానే ఉండేది. మారుతున్న పరిస్థితులతో పాటు పాత్రల వినియోగం, వాటి వాడకం పెరిగింది. ఫలితంగా రకరకాల మెటీరియల్స్‌తో పాత్రలు తయారు చేయడం ప్రారంభించారు. మట్టి పాత్రలను విస్మరించారు.అయితే రానురాను మట్టి కుండల స్థానంలో ప్లాస్టిక్ డ్రమ్ములు, ఫ్రిజ్‌లను వాడుతుండటంతో తాము తయారు చేసిన మట్టికుండలను కొనేవారు లేకుండా పోయారని వాపోతున్నారు. సామాన్య ప్రజలు గతంలో మట్టి కుండలలోనూ, కూజాలలోనూ నీటిని నిల్వ చేసుకునితాగేవారు. మట్టికుండలను పేదల ఫ్రిజ్ అని కూడా పేర్కొనేవారు. కానీ ఇప్పుడు ఫ్రిజ్?లు, కూల్ క్యాన్లు అందరికీ అందుబాటులోకి రావడంతో మట్టి కుండల వినియోగం తగ్గిపోయింది. దీపావళి వచ్చిందంటే ఇంటి ముంగిట వరుసగా మట్టి ప్రమిదలు పేర్చి నూనె దీపాలు వెలిగించే వారు. క్రమేణా కొవ్వొత్తులు, విద్యుద్దీపాలతో అలంకరణ చేస్తుండడంతో మట్టి ప్రమీదల ప్రాధాన్యత తగ్గిపోయింది. మట్టివస్తువుల స్థానంలో ప్లాస్టిక్ వస్తువులు రావడం వలన పర్యావరణానికి హాని కలుగుతోంది. తరతరాలుగా ఇదే వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న తమ కులవృత్తి ప్రస్తుతం తమకు భారంగా మారిందని కుమ్మరులు వాపోతున్నారు. ప్రభుత్వాలు కల్పించుకుని పర్యావరణానికి హితమైన మట్టిపాత్రలను ప్రోత్సహించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

## గోకవరం లో 2.లక్షల నగదు బ్యాగ్ పట్టపగలే చోరీ

గోకవరం, ఆగస్టు 29.ప్రజా పాలన: బ్యాంకు నుండి 2 లక్షలు నగదు విత్ డ్రా చేసుకొని నడిచి వెళ్తున్న వ్యక్తి చేతి నుంచి వెనక నుండి బైక్ పై వచ్చి నగదు బ్యాగ్ ఎత్తుకెళ్లిన ఘటన సోమవారం పట్టపగలు గోకవరంలో చోటుచేసుకుంది . గోకవరం ఎస్సై శివ నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక డ్రైవర్ కాలనీకి చెందిన హంసఫర్గుల కాశమ్మ సోమవారం స్థానికంగా ఉన్న ఇండియన్ బ్యాంక్, జాంపేట బ్యాంకుల నుంచి రూ రెండు లక్షలు విత్ డ్రా చేశారు. నగదును కవర్ లో పెట్టుకుని నడిచి వస్తుండగా వినాయకుని గుడి సమీపంలో వచ్చేసరికి వెనుక నుంచి బైక్ పై వచ్చిన అగంతకుడు నగదు కవర్ లాక్కుని పరారయ్యాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ నాగబాబు తెలిపారు. కాగా పట్టపగలే , నిఘా కెమెరాలు ఉన్న ప్రాంతంలో ఈ ఘరానా దొంగతనం స్థానికంగా కలకలం రేపింది.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే, వైసీపీ ఇంచార్జ్



చీరాల, ఆగష్టు 29, ప్రజాపాలన : చీరాల మున్సిపల్ పరిధిలోని, విఠల్ నగర్ లో, పోలేరమ్మ చెట్టు వద్ద, తిరునాళ్ల సందర్భంగా, పూజా కార్యక్రమాలలో,చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్ లు పాల్గొన్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ లకు, ఘన స్వాగతం పలికి, మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఆ యా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరా వు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, బత్తుల అనిల్, కంపా అరుణ్, వల్లెపు శ్రీనివాసరావు, కుంచాల ఏడుకొండలు, తమ్మి శెట్టి శ్రీనివాసరావు, తమ్మి శెట్టి రమణ, కుంచాల శ్రీనివాసరావు వల్లెపు శ్రీనివాసరావు, బండి కళ్ళ నరేష్ తదితరులు పాల్గొ న్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బలరామ్

వేటపాలెం, ఆగష్టు 29, ప్రజాపాలన : వేటపాలెం మండలం,



కొత్తపేట పంచాయితీ పరిధిలోని, రావి సుబ్బారాయుడు జయలక్ష్మి గార్ల కళ్యాణమండపంలో,జరిగిన ప్రముఖ న్యాయవాది చాదరాజుపల్లి మస్తాన్ రావు కుమార్తె భవ్య-నవీన్ కుమార్ ల రిసెప్షన్ వేడుకలకు, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి హాజరై,నూతన వధూవరులను ఆశీ ర్వదించారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీని వాసరావు, వైస్‌చైర్మన్ బొనిగల జైసన్ బాబు, చుండూరి వాసు, పులిపాటి బాబూరావు, మునిసిపల్ డి.ఇ.ఐసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం క్యాంప్ కార్యాలయంలో జగన్ ను కలిసిన ఈఎన్‌సీ ఛీఫ్





స్పెషల్ కరస్పాండెంట్ , ప్రజాపాలన :సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ ఛీఫ్, వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ (ఏవీఎస్ఎమ్, విఎస్ఎమ్) మర్యాదా పూర్వకంగా కలిశారు .రాజేష్ పెంధార్కర్ ఇటీవల ఈఎన్‌సీ ఛీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు.సీఎం వైఎస్ జగన్ ఈఎన్‌సీ ఫ్లాగ్ ఆఫీసర్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్‌ను సన్మానించి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందజేసారు.తూర్పు సముద్ర తీరంలో సముద్ర భద్రతకు సంబంధించి తలెత్తుతున్న సవాళ్ళను అధిగమించేందుకు భారత నావికాదళం చేపట్టిన వివిధ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ వివరించారు.తూర్పు నౌకాదళ కమాండ్ (ఈఎన్‌సీ) ఆధ్వర్యంలో వచ్చే ఫిబ్రవరిలో బహుపాక్షిక నావికా విన్యాసమైన మిలన్ 2024 కు విశాఖపట్నం నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. 57 దేశాల నుంచి ప్రముఖులు, నౌకాదళాల భాగస్వామ్యం ఉంటుందని అంచనా, మిలన్ 2024 విశేషాలను వైస్ అడ్మిరల్ సీఎంతో పంచుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌కు ఐఎన్ఎస్ విశాఖపట్నం షిప్ మోడల్‌ను కమాండింగ్ ఇన్ ఛీఫ్, వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ బహుకరించారు.ఈ సందర్భంగా సీఎంని కలిసిన నేవీ ఉన్నతాధికారులలో కెప్టెన్ విఎస్‌సి రావు (సివిల్ మిలటరీ లైజన్ (అడ్వైజరీ), కెప్టెన్ రోహిత్ కట్టోజు, కమాండర్ వైకే కిషోర్, లెఫ్టినెంట్ సాయికృష్ణ కూడా ఉన్నారు.

## రామిశెట్టి మురళీ అధ్వర్యంలో జనసేన నాయకుడు షేక్ కరీం పుట్టినరోజు వేడుకలు



గుడివాడ : ప్రజల కోసం అనేక సేవాలు అందించిన జనసేన నాయకుడు షేక్ కరీం పుట్టినరోజు వేడుకలను శుభంకర మానవ మహుదయా క్షేత్రం నిర్వహులు రామిశెట్టి మురళీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మంగళవారం పెద్దఎరికిపాడులోని శుభంకర మానవ మహుదయా క్షేత్రంలో జనసేన నాయకుడు షేక్ కరీం పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొప్పినేని శేషవాణి, చిరజీవి ఫ్యాన్సు అసోసియేషన్ అధ్యక్షుడు కందుల రవి, జనసేన నాయకులు పాలంకి సారధి, సందు పవన్, పేర్ని జగన్‌లు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సిద్ధతాలను గౌరవించి మన రాజ్యాంగ విలువలు, హక్కులు కాపాడానికి ప్రతి జనసేనికుడు పనిచేయలన్నారు. కరీం పార్టీని స్థాపించిన నాటి నుండి అనేక సేవా కార్యక్రమలు చేస్తు ప్రజల మన్ననలు పొందడం జరిగిందన్నారు. ప్రతి యువకుడు, మహిళాలు మన రాష్ట్రంలో జరుగుతున్న రాక్షపాలనను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని జనసేన బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకలు పాల్గొన్నారు.

## టిటిడిలో అన్య మతస్థులకు చోటు కల్పించించినందుకు నిరసనగా బిజెపి సంతకాల సేకరణ



గుడివాడ : టిటిడి బోర్డులో అన్య మతస్థులు, లిక్కర్ మాఫియాను పెట్టవద్దంటు మంగళవారం స్థానిక బంటుమిల్లిరోడ్డులోని అంజనేయస్వామి దేవాలయం వద్ద బిజెపి అధ్వర్యంలో సంతకాల సేకరణను నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శలంకాయల లీలాకుమారి, బిజెపి ప్రవాస్ యోజన జిల్లా ఇన్చార్జి సూరే లక్ష్మీనారాయణగాంధీ, పట్టణ అధ్యక్షుడు యర్రపోతు అర్జున్‌లు మాట్లాడుతూ టిటిడిలో దొంగలు పడ్డారన్నారు. పవిత్ర హైందవ దేవాలయాల్లో అన్య మతస్థులకు ప్రభుత్వం చోటు కల్పించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూర్రాళ్ళ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి సర్జరీలకు 60మంది గుంటూరు తరలింపు




చీరాల, ఆగష్టు 29, ప్రజాపాలన : చీరాల మండలం దేవాంగపురి గ్రామములో, నూతనంగా ఏర్పా టు చేసిన శంకర విజన్ సెంటర్ నుండి, ఉచిత కంటి సర్జరీ ల నిమిత్తం, గుంటూరు హాస్పిటల్ కు 60 మందిని పంపించారు. ఇప్పటికీ మొత్తం 500 మందికి, ఉచిత సర్జరీ లు విజ యవంతంగా పూర్తవటం సంతోషంగా ఉందని, నిర్వాహక ప్రతినిధి బీరక పరమేష్ హర్షం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు సభను విజయవంతం చేయండి

## యనమల రామకృష్ణుడు, జ్యోతుల నవీన్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ రూరల్, 29, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 2, జోన్ 2, సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు జోన్ 2, పరిధిలో ఉన్న ఇన్చార్జ్ లందరికి సూచించారు. మంగళవారం ఉదయం అచ్చంపేట జంక్షన్ వద్ద గల ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న మిసాల రాజు స్థలం లో సభా ప్రాంగణం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జూన్ 2 మీటింగ్ నిర్వహించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ రెండో తేదీన కాకినాడ లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని 35 నియోజకవర్గాల ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, ముఖ్య నాయకులతో ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండబడుతూ చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలనే దానిమీద దిశా నిర్దేశం చేస్తారన్నారు. యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన పై విసుగు చెంది ఈ తుగ్లక్ పాలన కు చరమ గీతం పాడేందుకు యావత్ రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని 2024, ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని అన్నారు. బిసి లకు, ఎస్సీ. యస్టి, మైనార్టీ. లకు పూర్వ వైభవం రావాలంటే టిడిపి గెలుపు అవసరమని దినికి గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తలను నాయకులు అనేవారు ప్రతి ఒక్కరూ వెన్ను దన్ను గా నిలిచి టిడిపి విజయానికి కృషి చేయాలని సూచించారు, ఈ విజయం సాధనలో భాగంగా మన అధినాయకుడు చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, యనమల వెంట మాజీ మంత్రి ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, యనమల కృష్ణుడు, పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, వరుపుల సత్యప్రభ రాజ, పైలా సుభాష్ చంద్రబోస్, పేరాబత్తుల రాజశేఖర్, పెంకే శ్రీనివాస్ బాబా, మిసాల రాజు వాసిరెడ్డి ఏసుదాసు, సులుకుర్తి వెంకటేశ్వరరావు , మల్లిపూడి వీరు, కాళా సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మరకట్టు గ్రామం నుండి ఆదోని మెయిన్ రోడ్ వరకు రోడ్డు కొంచెం వేసి వదిలేసిన ఆర్ అండ్ బి అధికారులు ను ప్రశ్నించిన బహుజన సమాజ్ పార్టీ



ఆలూరు ప్రజాపాలన ప్రతినిధి : ఆలూరు నియోజకవర్గం పరిధిలోని మరకట్టు గ్రామం నుండి ఆలూరు, ఆదోని మెయిన్ రోడ్డు వరకు వేసిన రోడ్డు కొన్ని రోజులకే అస్తవ్యస్తంగా మారినది అదే విధంగా ఆ రోడ్డు ఆరు కిలోమీటర్లు ఉన్నప్పటికీ దానిని రెండు కిలోమీటర్ల రోడ్డు వేసి అక్కడినుంచి వదిలిపెట్టడం జరిగినది అదేవిధంగా మరకట్టు గ్రామం నుండి పెద్దతుర్తారు గ్రామానికి చేరుకునే రోడ్డు ను బ్రిడ్జిలు కట్టి కొద్దిగా కంకర వేసి కాంట్రాక్టర్లు వదిలిపెట్టడం జరిగినది ఎందుకు ఆపేరని ప్రశ్నించినట్లయితే కాంట్రాక్టర్లు సమాధానం చెప్పడం లేదు అధికారులను అడిగితే అధికారులు పెడిచావని పెడుతున్నారు కాబట్టి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలోఈరోజు స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఈ రోడ్డు సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేయడం జరిగినది అదేవిధంగా వైద్య సదుపాయాల కోసం, నిత్యాసర సరుకుల కోసం తరచూ పెద్దవతూరు, మరికట్టు గ్రామాల నుండి ఆధోనికి ఎక్కువగా వెళుతూ ఉంటారు వారికి చాలా ఇబ్బంది కలుగుతున్నది ఆ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని సబ్ కలెక్టర్ గారిని మేము డిమాండ్ చేశాము దీంతో పాటుగా నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి చాలా గ్రామాల రోడ్లు వ్యవస్థను మరిచిన వైసిపి ప్రభుత్వం కళ్ళు తెరవకపోతే ఓటు ద్వారా ప్రజలు మిమ్మల్ని కళ్ళు తెరిపిస్తారని బహుజన సమాజ్ పార్టీ ఆలూరు నియోజకవర్గం అధ్యక్షులు మాట్లాడారు. అదేవిధంగా ఆలూరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అయిన సురేంద్ర మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లో చాలావరకు గ్రామాల రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి హెూళగుంద మండలం నుండి ఆదోని మండలానికి చేరుకోవాలంటే చాలా దీనమైన పరిస్థితిలు చవి చూస్తున్నారు. హెూళగుంద పట్టణానికి చుట్టుపక్కల ఉన్న 30 గ్రామాల నుండి ఆధోనికి తరచుగా వారి యొక్క కుటుంబ అవసరాల కోసం అయితేనేమి, వైద్య అవసరాల కోసమైతే నేమి, విద్య కోసమై చాలామంది విద్యార్థులు ఆదోనికి వస్తూ ఉంటారు అలాంటి మార్గం శిథిలావస్థలో ఉన్నప్పటికీ మంత్రి గారు ఉన్నా కూడా అలాంటి రోడ్లు ప్రజలకు ఉన్నాయంటే చాలా సిగ్గుచేటు కాబట్టి వెంటనే ఆ రోడ్డు విషయాలపై కాంట్రాక్టర్లతో సంప్రదించి వెంటనే ఆ రోడ్లను వేసి ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను కల్పించాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మేం డిమాండ్ చేస్తున్నాము.

## నాణ్యమైన ఇంజన్ ఆయిల్ ఎంపికలో సహాయపడే మొబిల్

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : మొబిల్ వారి సరికొత్త క్యాంపైనును లాంచ్ చేసారు. ట్రక్కింగ్ కష్టం ఇంజను ఆయిలు ఎంపిక కాదు ట్రక్కరులకు సహాయపడటానికి, వారు వారి ట్రక్కులకు సరైన నాణ్యత కల ఇంజనాయిలు ఎంపికలో సహాయపడటం వారి లక్ష్యం. మొబిల్ ట్రక్కర్లకు ప్రాధాన్యతనిచ్చి వారి ట్రక్కులు, వాటి వయస్సుని బట్టి ఇంజనాయిలు ఎంపికను సులభతరం చేయటంలో సహాయపడుతుంది. ఈ క్యాంపైనులో భాగంగా, మొబిల్ ప్రోడక్ట్ లేబుల్స్‌ను మరింత సరళతరం చేసి వారి ఉత్పత్తుల పేర్లు మార్చి, సంకేతాలను అలాగే సరళ భాషను అన్వయింపచేసింది. మొబిల్ వారి సరికొత్త కమర్షియల్ డీజిల్ ల్యూబ్రికెంట్స్‌ను విస్తృత స్థాయిలో పరిచయం చేస్తున్నారు.

## నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి కి వెలగపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో బెడ్లు వితరణ



నూజివీడు, ఆగస్టు 28, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం వెలగపూడి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ వెలగపూడి రాజకుమార్ ఆధ్వర్యంలో ఐసీయూలో అవసరమైన 25 లక్షల రూపాయలు విలువ చేసే 10 బెడ్లను ఉచితంగా అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ వెలగపూడి రాజకుమార్ మాట్లాడుతూ వెలగపూడి చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించి మూడు సంవత్సరాలు అవుతుందని, కోవిడ్ సమయంలో నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో అవసరమైన బెడ్లు, మందులు, ఇతర పరికరాలను అందజేశామన్నారు. ఆసుపత్రిలో డయాలసిస్ పేషెంట్లకు ఆసుపత్రిలో అందుతున్న సేవలను కొనియాడారు. మున్ముందు ఆసుపత్రికి తమ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర సింగ్ వెలగపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫౌండర్ రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రాజ్ కుమార్ భార్య శైలజ, తల్లి విజయలక్ష్మి, కుమారులు అనుమోల్, అనీష్, కృష్ణ కిరణ్, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు




గుడివాడ : ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో మంగళవారం స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి క్రీడాకారులు, కోచ్‌లతో కలిసి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత క్రీడారంగంలో ఆణిముత్యమైన హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ప్రతిభతో తొలినాళ్లలో భారత క్రీడా రంగాన్ని అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిన మహనీయుడన్నారు. ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు క్రీడాకారులు, కోచెస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సంచార జాతుల కులాల సంక్షే మమే లక్ష్యంగా.. చేపట్టిన చలో రాజమహేంద్రవరం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



చీరాల, ఆగస్టు29, ప్రజాపాలన : సంచార జాతుల కులాల సంక్షేమమే లక్ష్యంగా, చేపట్టిన చలో రాజమహేంద్రవరం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, సంచార జాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తి వెంకట దుర్గారావు పిలుపు నిచ్చారు. బాపట్ల జిల్లా చీరాల నియోజక వర్గంలోని, చీరాల, వేటపాలెం మండలాల్లో ఉన్న సంచార జాతుల కులాలనాయకులు, మహిళలతో కలిసి, జిల్లా సంచార జాతుల అధ్యక్షులు కత్తుల వెంకట దుర్గారావు ఆధ్వర్యంలో, ఈ నెల 31వ తేదీన, రాజమహేంద్రవరం జాంపేట లో, జరుగనున్న భారత దేశ విముక్తి, సంచార జాతుల 71వ స్వతంత్ర దినోత్స వం,7వ వార్షికోత్సవ సభ,రాష్ట్ర సభలను జయప్రదం చేయాలని కోరుతూ, విస్తృతంగా నిర్వహించిన ప్రచారా నికి విశేష స్పందన లభించింది. రాజమహేంద్ర వరం, జాంపేట లోని,ఆనంద్ కన్వేషన్ హాల్ లో ఆయా కార్య క్రమాలు జరుగుతాయని వివ రిస్తూ, అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరుతూ,సంచార జాతుల భారీ సభ,కార్యక్రమాల వివరాలున్న కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, బాపట్ల జిల్లా సంచార జాతుల అధ్యక్షులు కత్తుల వెంకట దుర్గారావు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ ఎం.బి.సి. కార్పొరేషన్ చైర్మన్, సంచార జాతుల వ్యవస్థాపక అధ్యక్షులు,పెంద్ర వీరన్న నేతృత్వంలో, సంచార జాతుల కులాలను రాజ్యాంగంలో చేర్చాలని, డి మాండ్ చేస్తూ, సంచార జాతుల సంక్షేమమే లక్ష్యంగా, చేపట్టిన చలో రాజమహేంద్రవరం కార్యక్రమాలను, జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రిపై ఉందన్నారు.సంచార జాతుల సమస్యలను, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి, వాటి పరిష్కారానికి, ఛైర్మన్ పెంద్ర.వీర న్న చేస్తు న్న కృషి ప్రశంసనీయమన్నారు. సంచార జాతుల సంక్షేమానికి,అభివృద్ధికి,సమిష్టి తత్వాన్ని చాటేందుకు, రాష్ట్ర సంచార జాతుల సభ భారీ ఎత్తున జరుగుతుందన్నారు. సంచార జాతుల నాయకులు, పెద్దలు, మహిళలు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. తొలుత ఆయా ప్రాంతాలలోని, గ్రామపెద్దలు,నాయకులచే,చలో రాజమహేంద్రవరంకార్యక్రమాల వాల్ పోస్టర్లు,కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంచార జాతుల పెద్దలు,నాయకులు మహిళలు, చీరాల మండలం నేతలు కత్తుల లక్ష్మయ్య, కత్తు ల ముసలయ్య, పసుపులేటి శ్రీనివాసులు, పసుపులేటి వెంక ట్రావు, పొగడ్త ఆంజనేయులు, ప్రసాదం రాంబాబు, పసుపులేటి లక్ష్మి, కత్తుల ఏడుకొండలు, పసుపులేటి సత్యనారాయ ణ, జంగాలపల్లి వెంకయ్య, కత్తుల బసవయ్య, పసుపులేటి వీరస్వామి, చిన్నకత్తుల వెంకటేశ్వర్లు, కత్తుల కోటేశ్వరరావు, కత్తుల లక్ష్మీనారాయణ, కత్తుల శ్రీను, పసుపులేటి రమణయ్య, కత్తుల శ్రీను (మొద్దు), పసుపు లేటి సుబ్బయ్య, కత్తుల శ్రీను (హైదరాబాద్), పొగడ్త ఇర్మియ, పసుపులేటి మణికంత, పసుపులేటి ఏడుకొండలు, పసుపులేటి శివయ్య, కత్తుల సాంబయ్య, కత్తుల దుర్గయ్య, కత్తుల గోపి, తెల్ల మే కల నరేష్, పసుపులేటి వీరయ్య, పసుపులేటి గోపి, తన్నీరు గోపి, పసుపులేటి సుబ్బారావు, సంకా భాషా, సంకా శ్రీను, అన్నపరెడ్డి శివ, పసు పులేటి డేవిడ్, వేటపాలెం మండలం నేతలు జక్కుల పెద నాగేశ్వరరావు, పసుపులేటి భాస్కరరావు, కత్తుల దుర్గ య్య, కత్తుల కోటయ్య, కత్తుల ఆంజనేయులు, జక్కుల సుబ్బా రావు, బొజ్జ అంకమ్మరావు, పరశురాం, కత్తుల శ్రీను, జక్కుల శీ నప్ప తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 30, ఆగష్టు 2023

## జాబిల్లిలో 'శివశక్తి'

చంద్రుడి దక్షిణ ధ్రువంపై భారతదేశం ప్రయోగించిన చంద్రయాన్-3 విజయవంతం కావడం మన అంతరిక్ష పరిశోధనా చరిత్రలో ఒక అద్భుతమైన విజయం అని చెప్పక తప్పదు. ల్యాండర్ విక్రమ్ నుంచి చంద్రుడిపైకి దిగిన రోవర్ ప్రజ్ఞాన్ చందమామ ఉపరితలంపై తన ప్రయాణాన్ని ప్రారంభించి అక్కడి వాతావరణం, ఉష్ణోగ్రతపై తన నివేదికలను కూడా పంపిస్తోంది. ఇది పరిశోధనకు కొత్త మార్గాల్ని తెరిచింది. అమెరికా, చైనా, రష్యా తర్వాత చంద్రుడిపై అడుగు పెట్టిన దేశం భారత్ మాత్రమే కాగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగు పెట్టిన తొలి అంతరిక్ష నౌక విక్రమ్ మన దేశానిదే కావడం మనకు గర్వకారణం. ఇదే ప్రాంతంలో ప్రవేశించేందుకు కొద్ది రోజుల ముందు రష్యా లూనా ప్రయత్నించి విఫలమైంది. చంద్రయాన్ విజయవంతం అయినప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ దక్షిణాఫ్రికా రాజధాని జోహాన్స్ బర్గ్‌లో బ్రిక్స్ సమావేశాల్లో ఉన్నారు. ఈ వార్త తెలిసిన వెంటనే దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసాతో పాటు ప్రపంచ దేశాధినేతలంతా మోదీని అభినందించారు. ఇది బ్రిక్స్ కుటుంబానికే గొప్ప విజయంగా ఆ గ్రూపు దేశాలు అభివర్ణించాయి. బ్రిక్స్ దేశాలన్నీ ఒక అంతరిక్ష సముదాయంగా ఏర్పడాలని మోదీ సూచించారు. చంద్రయాన్-3 సాధించిన విజయం చూసి మోదీ ఉప్పొంగిపోయారు. దక్షిణాఫ్రికా నుంచే చంద్రయాన్ అపూర్వ దృశ్యాలను చూసి శాస్త్రవేత్తలను అభినందించారు. మువ్వన్నెల పతాకాన్ని చేత ధరించి తాను భారతీయుడినైనందుకు గర్వపడుతున్నానని చెప్పారు. తన విదేశీపర్యటన నుంచి నేరుగా బెంగళూరుకు చేరుకుని ఇస్రో శాస్త్రవేత్తలను, అధికారులను అభినందించారు. శివ భక్తుడైన నరేంద్రమోదీ గుజరాత్‌లోని సోమనాథుడి పేరే ఇస్రో చైర్మన్‌కు ఉండడాన్ని చూసి ఆనందపరవశుడయ్యారు. అంతకు ముందు చైర్మన్ పేరులో కూడా శివుడు ఉండడం యాదృచ్ఛికమో, దైవలీలో నమ్మకాన్ని బట్టి ఉంటుంది. ఏమైన ఈ ప్రయోగంలో మహిళా శక్తి ప్రాధాన్యాన్ని కూడా గుర్తించి అంతరిక్ష నౌక విక్రమ్ చంద్రుడిపై అడుగు పెట్టిన ప్రాంతాన్ని నరేంద్రమోదీ 'శివ శక్తి' అని నామకరణం చేశారు. ఈ పేరు భారతీయతను సూచిస్తుందని ఇస్రో చైర్మన్ సోమనాథ్ స్వయంగా చెప్పారు. చంద్రయాన్-2 చంద్రుడిపై మిగిల్చిన పాద ముద్రలను తిరంగగా భావిద్దామని మోదీ చెప్పారు. చంద్రుడిపై మేక్ ఇన్ ఇండియాను తీసుకువెళ్లి అక్కడ భారత పతాక ఎగురవేసిన ఘనత శాస్త్రవేత్తలకే దక్కుతుందని ఆయన ప్రశంసించారు. ఆగస్టు 23 చంద్రుడిపై దేశం జెండా ఎగురవేసిన రోజు. దాన్ని జాతీయ అంతరిక్ష దినంగా ప్రకటిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం అంతర్జాతీయ నేతగా అవతరించే రోజులు సమీపిస్తున్నాయని మోదీ చెప్పారు. 21వ శతాబ్దంలో ప్రపంచం ఎదుర్కొనే సవాళ్లకు భారతదేశమే జవాబివ్వగలదని ఆయన అన్నారు. చంద్రయాన్-3 మిషన్‌లో మహిళలు కీలకపాత్ర పోషించినందుకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. శాస్త్రవేత్తలను ప్రోత్సహించి, వారికి కావల్సిన సాధన సంపత్తులను సమకూర్చడం మాత్రమే కాదు, వారి వైఫల్యాలలోనూ, విజయాలను పాలు పంచుకోవడం దేశ నాయకుడి బాధ్యత. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ శాస్త్రవేత్తలను ప్రోత్సహిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా యువతను, మహిళలను శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రవేశించి తమ సత్తా చాటవలసిందిగా ఆయన అనేక సందర్భాల్లో వారి భుజం తట్టారు. అంతరిక్ష రంగంలో వినూత్న ప్రతిభను ప్రవేశించేందుకు ఆయన ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రవేశపెట్టారు. చంద్రయాన్-2 ప్రయోగం విఫలమైనప్పుడు మోదీ అప్పటి ఇస్రో చైర్మన్ కె.శివన్‌ను కౌగలించుకుని ఓదార్చారు. 'కొద్దిలో మన ప్రయోగం విఫలమైంది. వచ్చేసారి మరింత ఆత్మ విశ్వాసంతో ప్రయోగిద్దాం' అని ఆయన వెన్నుతట్టారు. మోదీ ఇచ్చిన ప్రోత్సాహం అండదండలతోనే నాలుగేళ్లలోనే మరో ప్రయాగం చేసి చంద్రుడిపై విక్రమ్ అడుగుపెట్టేలా మన శాస్త్రవేత్తలు చేయగలిగారు. 'ఆ రోజు మోదీ నన్ను ఓదార్చి ఇచ్చిన ప్రోత్సాహంతోనే చంద్రయాన్-3ను విజయవంతంగా ప్రయోగించగలిగామ'ని శివన్ స్వయంగా మీడియాకు చెప్పారు. మోదీ ఇచ్చిన స్ఫూర్తి, మద్దతుతో శాస్త్రవేత్తలు తమ కల నెరవేరేందుకు గత నాలుగేళ్లుగా అహోరాత్రులు కృషి చేసినందుకే ఫలితాలు సాధించారని ఆయన అన్నారు. ప్రధాని మోదీ తీసుకున్న వ్యక్తిగత శ్రద్ధ వల్లనే భారతదేశం ఇవాళ తన శాస్త్ర సాంకేతిక శక్తిని ప్రపంచానికి చూపగలిగిందని బీజేపీ నేతలు, కేంద్రమంత్రులు మాత్రమేకాదు, శాస్త్రవేత్తలు కూడా ప్రకటించారు. గత ప్రభుత్వాలు చంద్రయాన్‌కు సరైన నిధులు కేటాయించలేదని, ఇస్రోపై కాంగ్రెస్‌కు విశ్వాసమే లేదని ఇస్రో మాజీ శాస్త్రవేత్త నంబి నారాయణన్ చెప్పారు. ఇస్రో శాస్త్రవేత్తలకు మోదీ ఇచ్చినంత ప్రోత్సాహం మరెవరూ ఇవ్వలేదని, ఒక దూరదృష్టి గల ఇలాంటి నాయకుడే మనకు అవసరమని, ఆయన నేతృత్వంలో దేశం అద్భుతాల్ని సాధిస్తుందని ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త ఎఫ్‌బి సింగ్ అన్నారు. మోదీ ప్రసంగం అంతరిక్ష రంగంలో మరింత అంకిత భావంతో పనిచేసేందుకు పురిగొల్పుతోందని స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ ఎం దేశాయి అన్నారు. మోదీని కలుసుకోవడం తమనెంతో భావోద్వేగాలకు గురి చేసిందని, అంతరిక్ష రంగంలో నారీ శక్తి ప్రాధాన్యతను మోదీ గుర్తించడం తమను ఉప్పొంగేలా చేసిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రియాంకా మిశ్రా, సౌజన్య, రీమా ఘోష్ తదితరులు ఎందరో అన్నారు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే చంద్రయాన్-3 ప్రయోగ సాఫల్యత ఘనత ప్రధాని మోదీకి లభించడాన్ని చూసి కాంగ్రెస్ నేతలు ఓర్వలేకపోతున్నారు. నెహ్రూ కాలం నుంచే అంతరిక్ష రంగంలో పరిశోధనలకు ప్రోత్సాహం లభించిందని, అందులో మోదీ గొప్పేం లేదని వారు అంటున్నారు. గతంలో అంతరిక్ష పరిశోధన ప్రారంభం కాలేదని ఎవరూ అనలేరు. అయితే కాంగ్రెస్ గతంలోనే చిక్కుకుపోయింది. గతంలో సాధించిన విజయాలకు నెహ్రూ, ఇందిరాగాంధీలు కారణమని వారు చెప్పుకుంటున్నప్పుడు ఈ 9 సంవత్సరాల్లో సాధించిన విజయాలకు నరేంద్రమోదీ కారణమని ఎందుకు అంగీకరించకూడదు? ఇస్రో శాస్త్రవేత్తలకే విజయం ఆపాదించాలనే కాంగ్రెస్ నేతలు అదే ఇస్రో శాస్త్రవేత్తలు మోదీ ఇచ్చిన ప్రోత్సాహాన్ని ప్రశంసించడాన్ని ఎందుకు చూడలేకపోతున్నారు. అంతరిక్ష పరిశోధనతో సహా వివిధ శాస్త్ర, సాంకేతిక రంగాలలో గత ఏడు దశాబ్దాల్లో సాధించలేని విజయాలను మనం ఈ తొమ్మిదేళ్లలోనే ఎందుకు సాధించగలుగుతున్నాం? ఈ ప్రశ్నకు జవాబు కాంగ్రెస్ నేతలకు తెలిసినా బాహాటంగా చెప్పలేరు మోదీ ఇస్తోన్న ప్రోత్సాహం, ప్రోద్బలం, అందిస్తోన్న నాయకత్వం మూలంగానే అనేక రంగాల్లో భారత్ సత్వర పురోగతి సాధిస్తోందని వారికి బాగా తెలుసు. కుటుంబ పాలన, వ్యవస్థల వైఫల్యం, అవినీతి, బుజ్జగింపు రాజకీయాలతో కూడిన కాంగ్రెస్ పాలనలో శాస్త్ర, సాంకేతిక రంగాలు ఎంతవరకు విజయం సాధించాయో ప్రజలకు తెలియదా ఏమిటి?

# యూనివర్సిటీల విధ్వంసం




దేశంలోని యూనివర్సిటీలను బిజెపి ప్రభుత్వం భారీ ఎత్తున ధ్వంసం చేస్తోంది. వాటి వ్యవస్థలను విధ్వంసం చేశాక కలిగే నష్టాన్ని పూడ్చడం అంత తేలికైన విషయం ఏమీ కాదు. యూనివర్సిటీలు అంటే కొన్ని భవనాల సముదాయం మాత్రమే కాదు. అక్కడ కేవలం పాఠాలను బోధించడం మాత్రమే జరుగుతుంది అనుకోరాదు. ఏ కోచింగ్ సెంటర్ లోనైనా పాఠాలను బోధించవచ్చు. యూనివర్సిటీ అంటే అక్కడ ఆలోచనకు విలువ ఉండాలి. అలా ఆలోచనకు విలువనిచ్చే శీలవంతమైన వాతావరణాన్ని రూపొందించాలి. అశోకా యూనివర్సిటీలో జరిగింది మాత్రం చాలా అసాధారణమైన విషయం. ఒక ఫాసిస్టు రాజ్యం విమర్శను ఏ మాత్రమూ సహించలేకపోవడం, ఆ విమర్శ పూర్తిగా విద్యావిషయికమైనదైనా, దానిని అణచివేయాలనుకోవడం, ఆ విమర్శలు వెలుగులోకి రాకుండా కప్పిపుచ్చడానికి పూనుకోవడం ఇక్కడ కనిపిస్తోంది. పరిశోధనలకు పడే కళ్ళెం సామాజిక శాస్త్రాల దగ్గరే ఆగిపోతుందని అనుకోకూడదు. త్వరలోనే ప్రకృతి శాస్త్రాలలోని పరిశోధనలకూ ఇదే గతి పడుతుంది. హిందూత్వ శక్తులు ప్రచారం చేసే మూఢనమ్మకాలను ఈ రంగాలలో జరిగే శాస్త్ర పరిశోధనలు ప్రశ్నిస్తాయి. అప్పుడు హిందూత్వ శక్తులు జోక్యం చేసుకుని ఆ పరిశోధనలను తిరగరాయాలని ఒత్తిళ్లు తెస్తాయి. అప్పుడు యూనివర్సిటీల హేతుబద్ధతే అదృశ్యం అయిపోతుంది. ఇక ఆ యూనివర్సిటీలు కోచింగ్ సెంటర్ల స్థాయికి దిగజారుతాయి. బిజెపి పాలనకు ప్రజానీకం ముగింపు పలికిన అనంతరం భారతీయ సమాజానికి, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలకు అది కలిగించిన నష్టాన్ని పూడ్చుకునే పని జరుగుతుంది. ఐతే రెండు అంశాలలో అది చేస్తున్న విధ్వంసాన్ని పూడ్చడం చాలా కష్టమౌతుంది. మొదటిది: బిజెపి ప్రభుత్వం ధ్వంసం చేస్తున్న పురాతన, చారిత్రిక కట్టడాలను తిరిగి నిర్మించుకోవడం. ఈ విధ్వంసం బాబ్రీ మసీద్ కూల్చివేతతో మొదలైంది, కేవలం రెండు మతాల ప్రజల నడుమ విద్వేషపూరిత వాతావరణాన్ని సృష్టించడం ఒక్కటే కాదది. 400 సంవత్సరాలకు పైబడిన చరిత్ర ఉన్న ఆ పురాతన కట్టడాన్ని ఏమాత్రం నాగరికత ఉన్న వారైనా ఆ విధమైన వినాశనానికి పూనుకోరు. కనీసం ప్రజల పట్ల ఏ పాటి గౌరవ మర్యాదలున్నా ఆ విధమైన వినాశనానికి సిద్ధపడరు. ఈ విధ్వంస ధోరణి ఆ తర్వాత కూడా కొనసాగుతోంది. పార్లమెంటు భవనానికి పక్కనే మరొక నిర్మాణాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. ఎంతో శ్రద్ధతో రూపొందించిన పాత లే-ఔట్‌కు లోబడి వ్యవహరించాలన్న కనీసమైన బాధ్యత కూడా ఈ ప్రభుత్వానికి లేదు (ఆ లే-ఔట్‌ను పాత వలస పాలకులు రూపొందించారని, దానిని ఖాతరు చేయనవసరం లేదని చెప్పడం ఎంతమాత్రమూ సమర్ధనీయం కాదు.) ఇక రెండవ అంశం: దేశంలోని యూనివర్సిటీలను బిజెపి ప్రభుత్వం భారీ ఎత్తున ధ్వంసం చేస్తోంది. వాటి వ్యవస్థలను విధ్వంసం చేశాక కలిగే నష్టాన్ని పూడ్చడం అంత తేలికైన విషయం ఏమీ కాదు. యూనివర్సిటీలు అంటే కొన్ని భవనాల సముదాయం మాత్రమే కాదు. అక్కడ కేవలం పాఠాలను బోధించడం మాత్రమే జరుగుతుంది అనుకోరాదు. ఏ కోచింగ్ సెంటర్ లోనైనా పాఠాలను బోధించవచ్చు. యూనివర్సిటీ అంటే అక్కడ ఆలోచనకు విలువ ఉండాలి. అలా ఆలోచనకు విలువనిచ్చే శీలవంతమైన వాతావరణాన్ని రూపొందించాలి. అలా చేయడానికి కొంత సమయం పడుతుంది. మూడవ ప్రపంచ దేశాలలో ఆ విధమైన వాతావరణాన్ని సృష్టించడం చాలా కష్టం. ఐతే ఆ విధమైన వాతావరణం ఉన్న కొద్ది కేంద్రాలనైనా భారతదేశం రూపొందించుకోగలిగింది. ఇది గొప్ప విషయం. దీనికి దోహదం చేసిన అంశాలలో మన దేశం పెద్దదిగా ఉండడం ఒక కారణం. మన ఇరుగు పొరుగు దేశాల యూనివర్సిటీల లోని మేధావులు తమ తమ దేశాలలో విద్యావిషయికంగా ఒక సక్రమమైన వాతావరణాన్ని నిర్మించుకునేందుకు తగిన వనరులు లేవని వాపోతుంటారు. అదొక్కటే కాదు. మన భారతీయ సమాజంలో లోతైన, గంభీరమైన ఆలోచనల పట్ల అందరికీ గౌరవం ఉంది. ఆ విధమైన ఆలోచనలతో వారు ఏకీభవించకపోయినా, వాటిని గౌరవించే సాంప్రదాయం ఉంది. ఫాసిస్టు స్వభావంతో ఉండే సంస్థలకు స్వయంగా అటువంటి గంభీరమైన ఆలోచనలు అంటూ ఏమీ ఉండవు. అంతేగాదు, అటువంటి ఆలోచనల పట్ల వాటికి ఏమాత్రమూ గౌరవం ఉండదు కూడా. దేశంలో ఉన్న కొద్దిపాటి గంభీరమైన మేధో కేంద్రాలను అన్నింటినీ ఎలాగైనా నాశనం చేయడానికి ఒక పద్ధతి ప్రకారం మొండిగా సాగుతోంది. యూనివర్సిటీలపై బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న ఈ దాడి వలన దేశానికి ఎనలేని నష్టం కలుగుతుంది. మొదట్లో ప్రభుత్వ యూనివర్సిటీలతో మొదలైన ఈ దాడి ఇప్పుడు ప్రైవేటు యూనివర్సిటీలకు సైతం పాకింది. ప్రపంచంలోని అత్యుత్తమ డిగ్రీ కోర్సులను బోధించే ఢిల్లీ యూనివర్సిటీ, సామాజిక శాస్త్రాలలో తమ వద్ద జరిగే చర్చలతో సామ్రాజ్యవాద దేశాలకు విద్యా రంగంలో గల ఆధిపత్యాన్ని సవాలు చేయగలిగిన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, రవీంద్రనాథ్ టాగూర్ దృక్పథంతో రూపొందిన విశ్వభారతి యూనివర్సిటీ- ఇవన్నీ ఇప్పుడు తమ గత వైభవాన్ని కోల్పోయి శిధిలాలుగా మిగిలాయి. ఆర్‌ఎస్‌ఎస్‌కు సంపూర్ణ విధేయతను కలిగివుండడమే ప్రధాన అర్హతగా ఉన్న వ్యక్తులను వీటికి ఉప కులపతులుగా నియమించింది బిజెపి ప్రభుత్వం. యూనివర్సిటీలను తమ "స్వాధీనం లోకి" తెచ్చుకునే లక్ష్యంతో తగిన విద్యార్హతలుగాని ప్రమాణాలు గాని లేనివారిని బోధనా సిబ్బందిగా అడ్డగోలు నియామకాల ద్వారా నింపివేసింది. విద్యార్ధులను కూడా ఆ విధమైన కొలబద్దల ఆధారంగానే తీసుకుంది. యూనివర్సిటీలలో ఉండే వివిధ అకడమిక్ సంస్థలను, తనకు లొంగివుండే వారితో నింపివేసింది. డీన్ లుగా, చైర్‌పర్సన్ లుగా ఉండే తన బంటుల పదవీకాల పరిమితులు అయిపోయినా, వారినే కొనసాగిస్తోంది. ఈ చర్యలతో యూనిర్సిటీలలో ఉండే చైతన్యశీలమైన ప్రజాస్వామిక వాతావరణం, విలువలు నాశనమయ్యాయి. తనకు అనుయాయులుగా వ్యవహరించే గూండాలను దింపి తమను వ్యతిరేకించేవారిని భయభ్రాంతులకు గురిచేసింది. అంతేకాదు. ఒకప్పుడు ఉన్నత విద్యా, బోధనా ప్రమాణాలకు పేరుపొందిన ఈ ప్రతిష్టాత్మక విద్యాకేంద్రాలలోని విద్యా ప్రమాణాలను కూడా నీరుగార్చింది. ఇవన్నీ చాలవన్నట్టు ఈ యూనివర్సిటీలకు నిధుల కొరతను కూడా కలిగించింది. ఇప్పుడు ఈ తరహా దాడి ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు కూడా వ్యాపించింది. ప్రభుత్వ రంగ యూనివర్సిటీలు బలహీనపడుతున్న కాలంలో ఈ ప్రైవేటు యూనివర్సిటీలు ఏర్పడ్డాయి. అశోకా యూనివర్సిటీలో జరిగింది చూస్తే అటువంటిది ఇంకెక్కడా జరిగివుండదని అనిపిస్తుంది. ఆ యూనివర్సిటీలోని ఒక అధ్యాపకుడు ఒక అకడమిక్ పేపర్‌ను రూపొందించాడు. సేకరించిన గణాంకాలను చాలా శ్రద్ధగా విశ్లేషించి, దాని ఆధారంగా రూపొందించిన పత్రం అది. 2019 పార్లమెంట్ ఎన్నికలలో కొన్ని నియోజక వర్గాలలో ఎన్నికల ఫలితాలను తారుమారు చేసినట్టు ఆ పత్రం నిర్ధారించింది. ఈ మాదిరి పరిశోధనా పత్రాలు యూనివర్సిటీలలోనే తయారు కావాలి. కాని బిజెపికి చెందిన సోషల్ మీడియా మూకలు ఆ అధ్యాపకుడిపై ఒక్కపెట్టున విరుచుకుపడ్డాయి. అదే సమయంలో ఆ యూనివర్సిటీ యాజమాన్యం ఆ పరిశోధనా పత్రంతో తనకేమీ సంబంధం లేదంటూ ప్రకటించింది. యూనివర్సిటీకి విరాళాలు ఇచ్చే వారితో ప్రధానంగా ఏర్పడిన యూనివర్సిటీ గవర్నింగ్ బాడీ ఈ విద్యాపరమైన పరిశోధనా పత్రాన్ని చర్చించి దానిలో కొన్ని మార్పులను కూడా సూచించింది. నిజానికి గవర్నింగ్ బాడీ పని కాదది. ఈ పరిణామాల అనంతరం ఆ అధ్యాపకుడు తన రాజీనామాను సమర్పించాడు. ఐతే యూనివర్సిటీ ఈ విషయంలో వ్యవహరించిన తీరు పట్ల అతను పని చేసిన విభాగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతేగాక, అతడిని తిరిగి విధులలోకి తీసుకోకపోతే నిరసనలకు దిగవలసి వస్తుందంటూ హెచ్చరించింది. ప్రైవేటు యూనివర్సిటీల గవర్నింగ్ బాడీ అంటే దానిలో కొంతమంది వ్యాపారవేత్తలు దాతల పేరుతో ఉంటారు. అటువంటి గుంపు ఒక అకడమిక్ పేపర్ మీద తీర్పు చెప్పడానికి తయారవడం అనేది గతంలో ఎన్నడూ జరగలేదు. ఈ విషయం అశోకా యూనివర్సిటీ అధికారులకు గాని, ఆ గవర్నింగ్ బాడీ సభ్యులకు గాని తెలియనిదేమీ కాదు. కాని వాళ్ళకి బిజెపి ప్రభుత్వం అంటే ఉన్న భయం వల్ల వారంతా ఆ విధంగా ప్రవర్తించారు. తనపై ఏ విమర్శ చేసినా అలా చేసినవారిపట్ల శత్రుపూరితంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది. అది కేవలం ఒక విద్యావిషయిక పత్రం రూపంలో వచ్చినా సరే దానిని సహించదు. ఆ సంగతినే ఆ యూనివర్సిటీ అధికారుల ద్వారా, గవర్నింగ్ బాడీ ద్వారా యూనివర్సిటీ మొత్తానికి తెలియజెప్పింది బిజెపి. ఒక యూనివర్సిటీగా తనను పరిగణించాలనుకునే ఏ సంస్థా ఇటువంటి పరిస్థితులను సహించదు. దేశంలో పేదరికం అంతకు ముందు కాలంలో కన్నా బిజెపి పాలనా కాలంలో పెరిగిందంటూ ఎవరైనా ఒక పరిశోధనా పత్రం సమర్పిస్తే దానిని రాసిన వ్యక్తికీ ఇదే గతి పడుతుందన్నమాట. గణాంకాల ఆధారంగా ఒకానొక పత్రం గనుక వ్యవసాయ సంక్షోభం కొనసాగుతున్న ఫలితంగా గ్రామీణ తలసరి ఆదాయం అంతకు మునుపటి కన్నా బిజెపి పాలనాకాలంలో తగ్గిపోయిందని నిర్ధారిస్తే, దానిని అధికారులు ఆదేశించిన విధంగా మార్పులు చేయవలసిందే అన్నమాట. ఇటువంటి నేపథ్యంలో పరిశోధన అంటే బిజెపి ప్రభుత్వం ప్రచారం చేసుకునే కరత్రాలను రూపొందించడమే ఔతుంది. యూనివర్సిటీలలో బోధన అనేది ఎప్పటికప్పుడు అక్కడ జరిగే పరిశోధనల ప్రాతిపదికన తన ప్రమాణాలను పెంచుకుంటూ పోతుంది. మరి ఆ పరిశోధనే నిలిచిపోతే బోధన కూడా దారీ తెన్నూ లేకుండా అయిపోతుంది. అంటే ఆ యూనివర్సిటీ చచ్చిపోయినట్టే లెక్క. ఈ నిర్ధారణ మరీ అతిగా ఉందని కొందరు అనుకోవచ్చు. ప్రతీ ప్రైవేటు యూనివర్సిటీలోనూ అధికారులు, విరాళాలిచ్చే దాతలు ఆ యూనివర్సిటీ విద్యా వాతావరణం మీద చాలా బలమైన ప్రభావాన్ని చూపించడం సహజమేనని వారు చెప్పవచ్చు. ఉత్తర అమెరికా ఖండంలోని యూనివర్సిటీలలో వాళ్ళు అటువంటి బలమైన ప్రభావాన్ని చూపించడం, అక్కడ నియామకాలను నియంత్రించడం పరిపాటి. పాతరోజుల్లో ఉత్తర అమెరికా యూనివర్సిటీలు విద్యావేత్తలైన యూదులపట్ల ప్రతికూల వైఖరిని, వివక్షతను పాటించారు. ఇప్పటికాలంలో పాలస్తీనా పోరాటం పట్ల, సానుభూతి ప్రదర్శించేవారి పట్ల అటువంటి వైఖరినే అవలంబిస్తున్నారు. ఇక మార్క్సిస్టుల పట్ల ఆ యూనివర్సిటీలు ప్రదర్శించే వివక్షత సంగతి చెప్పనక్కరలేదు. పాల్ ఎం స్వీజీ (ప్రముఖ మార్క్సిస్టు రాజకీయ, ఆర్థికవేత్త) గౌరవ ప్రొఫెసర్‌గా వ్యవహరించమని కోరుతూ చాలా యూనివర్సిటీల నుండి వచ్చే ఆహ్వానాలను తిరస్కరించవలసి వచ్చింది. ఆ యా యూనివర్సిటీలలో బోధన నిమిత్తం తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన మార్క్సిస్టు పరిశోధకులను తొలగించేందుకు అతని పర్యటనలను ఒక సందర్భంగా ఆ యూనివర్సిటీల యాజమాన్యాలు ఉపయోగించుకోవడమే అతను ఆహ్వానాలను తిరస్కరించడానికి కారణం. ఐతే, విదేశీ ప్రైవేటు యూనివర్సిటీలలో అధికారులుగాని, విరాళాలిచ్చే పారిశ్రామికవేత్తలు గాని ప్రదర్శించే వివక్షత, కక్ష సాధింపులకు, ఇక్కడ ప్రస్తుతం భారతదేశంలో యూనివర్సిటీలలో సాగుతున్నదానికి రెండు మౌలికమైన తేడాలు ఉన్నాయి. మొదటిది: అక్కడ జరిగే అణచివేతల వెనుక ప్రభుత్వం జోక్యం కనిపించదు. అక్కడ దాతలకుండే పక్షపాత ధోరణి కాని, వారు పాలక ప్రభుత్వం పట్ల సానుకూల వైఖరి తీసుకోవడం కాని వారి చర్యలకు దోహదం చేసివుండవచ్చు. కాని ప్రత్యక్ష రాజకీయ జోక్యం, బ్లాక్ మెయిలింగ్ వంటివి ఉండవు. ఇక రెండవది: విదేశీ ప్రైవేటు యూనివర్సిటీలలో గవర్నింగ్ బాడీలు గాని, అధికారులు గాని అక్కడ విద్యా విషయికంగా రూపొందిన పరిశోధనా పత్రాల విషయంలో జోక్యం కలిగించుకోవడం చాలా అరుదు. అన్ని పరిశోధనా పత్రాలనూ ఆ పరిశోధకులకు మార్గదర్శకులుగా వ్యవహరించే ప్రొఫెసర్లు స్వతంత్రంగా, ఎటువంటి ఒత్తిడులూ లేకుండా పరిశీలించి చూస్తారు. ఆ పత్రాలలో ఉండే విషయాన్ని మార్చివేయాలన్న వత్తిడి, జోక్యం బైటనుండి ఉండవు. కాని ఇక్కడ అశోకా యూనివర్సిటీలో జరిగింది మాత్రం చాలా అసాధారణమైన విషయం. ఒక ఫాసిస్టు రాజ్యం విమర్శను ఏ మాత్రమూ సహించలేకపోవడం, ఆ విమర్శ పూర్తిగా విద్యావిషయికమైనదైనా, దానిని అణచివేయాలనుకోవడం, ఆ విమర్శలు వెలుగులోకి రాకుండా కప్పిపుచ్చడానికి పూనుకోవడం ఇక్కడ కనిపిస్తోంది. కాని, అటువంటి ధోరణి ఫలితంగా సామాజిక శాస్త్రాలలో ఏ విధమైన పరిశోధనలూ జరిగేందుకు అవకాశమే లేకుండా పోతుంది. సామాజిక శాస్త్రాలు ప్రధానంగా సమాజంతో, అందులో జరిగే పరిణామాలతో ముడిపడి వుంటాయి. ఆ పరిణామాలు ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాలతోను, ప్రభుత్వం చేపట్టే చర్యలతోను ముడిపడి వుంటాయి. వాటన్నింటినీ అధ్యయనం చేయకుండా వాటి ఫలితాలను వాస్తవిక దృష్టితో చూడకుండా , ఒక పరిశోధకుడు తన శోధనను ఏవిధంగా సాగించగలుగుతాడు ? పరిశోధనలకు పడే కళ్ళెం సామాజిక శాస్త్రాల దగ్గరే ఆగిపోతుందని అనుకోకూడదు. త్వరలోనే ప్రకృతి శాస్త్రాలలోని పరిశోధనలకూ ఇదే గతి పడుతుంది. హిందూత్వ శక్తులు ప్రచారం చేసే మూఢనమ్మకాలను ఈ రంగాలలో జరిగే శాస్త్ర పరిశోధనలు ప్రశ్నిస్తాయి. అప్పుడు హిందూత్వ శక్తులు జోక్యం చేసుకుని ఆ పరిశోధనలను తిరగరాయాలని ఒత్తిళ్లు తెస్తాయి.

## ఘనంగా 161వ గిడుగు వెంకట రామమూర్తి జయంతి



కారంపూడి... అగస్ట్29...ప్రజాపాలన... ప్రతినిధి...స్థానిక మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెయిన్ నందువ్యావహారిక భాషా పితామహుడు గిడుగువెంకట రామమూర్తి 161వ జయంతిని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విధ్యాశాఖాదికారి రవి కుమార్ , గౌరవ అతిథి ఆనందల హరి నిర్వహకులు శ్రీనివాసరావు ఆత్మీయ అతిథి షేక్ మహమ్మద్ రఫీ, పాఠశాల విధ్య కమిటీ ఛైర్మన్ బి.బాలు నాయక్ పాల్గొని తెలుగు భాషా గొప్పతనం, గిడుగు రామమూర్తి సేవ గురించి పిల్లలకు చక్కగా వివరించారు. ఆ తరువాత ఈ నెల 23 నుండి 29 వరకు భాషా వారోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చివరిగా పాఠశాల నిర్వహణ,పాఠశాలలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు కె.పుల్లమ్మ ,మరియు సిబ్బందిని మండల విద్యాశాఖ అధికారి కొనియాడారు.ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించిన ఉపాధ్యాయుడు,సాహితీ వేత్త మాన్ సింగ్ నాయక్ ను పాఠశాల సిబ్బంది అభినందించారు.

## జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డ్స్ ప్రకటన



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా ది 29 8 23న జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా నందు స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డ్స్ ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి సహకారంతో కృష్ణాజిల్లా డీఈఓ కృష్ణా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా నందు పాఠశాలల్లో కు స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డును ప్రకటించడం జరిగినది వారికి కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటో సర్టిఫికెట్ దుస్సాలతో సన్మానం చేసి మిగతా పాఠశాలలో కూడా ఈ విధంగా వచ్చే సంవత్సరం పోటీపడి క్రీడలను ప్రోత్సహించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనలో ప్రధాన భూమిక పోషించాలని కలెక్టర్ గారు తెలియజేశారు ఈ స్పోర్ట్స్ ఎక్సెంట్ అవార్డ్స్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం ఎస్కేపి హిందూ హైస్కూల్ విజయవాడ వారు పొందగా అలాగే రెండవ స్థానం కేబీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పటమట వారు పొందగా మూడవ స్థానం గవర్నమెంట్ హై స్కూల్ మైలవరం వాళ్లు పొందగా నాలుగవ స్థానం నిర్మల్ హైస్కూల్ విజయవాడ వారు ఐదవ స్థానం ఎస్టిబిఆర్ దుర్గాపురం వారు పొంది ఉన్నారు వివరాల్లోకెళ్తే 238 పాయింట్స్ తో కేబీసీ జడ్పీ బాయ్స్ పడమట విద్యార్థులు రాష్ట్రస్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలలో ఆడి ఈ ఘనతను సాధించి పెట్టినందుకు స్థానిక ప్రధానోపాధ్యాయులు కేపీ ప్రేమ్ సాగర్ వ్యాయామ సహాయకులు ఎల్ దుర్గారావు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎస్ రమేష్ అలాగే మహిళా వ్యాయామ సహాయకులు సిహెచ్ చంద్రకళ అలాగే బుద్ధ యోగ ఇన్స్ట్రక్టర్ రఘు బాబు ఈ విజయాన్ని సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది క్రీడా ప్రియులు అందరూ కూడా ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ బోనాల జాతరను తలపించిన ... పెంటపల్లి ముత్యాల అమ్మవారి బోనాల జాతర

గోకవరం ఆగస్టు 29 ప్రజాపాలన: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంపయర్రంపాలెం పంచాయతీ పరిధిలోని పెంటపల్లి గ్రామంలో కొలువై ఉన్న ముత్యాలమ్మ



అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించారు . జాతర మహోత్సవంలో భాగంగా నాలుగో రోజు అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. తెలంగాణలో జరిగే బోనాల జాతరను తలపించే విధంగా పెంటపల్లి గ్రామంలో బోనాలు జాతర జరిగింది . భాజ భజంత్రీలతో బాణాసంచాలతో గ్రామం నలుదిశలా నుంచి వందలాదిమంది మహిళలు బోనాలు ఎత్తి గ్రామంలో ఊరేగింపుగావెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ తరహాలో ముత్యాల అమ్మవారి జాతర గ్రామస్తులు ఆర్థిక సహాయ సహకారాలతో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు . అదేవిధంగా గ్రామంలో ఉన్న మహిళలు జాతరలో భాగంగా నాలుగో రోజు కావడంతో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఇక్కడ ఆనవైతిగా వస్తుందని చెప్పారు . రెండు సంవత్సరాలుగా ఈ బోనాలు పండుగ నిర్వహించడం వల్ల ఆ అమ్మవారి కరుణ కటాక్షాలు అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులు పై ఉంటుందన్నారు. అమ్మవారి ఆలయం వేళ్ళే రహదారి సరిగా లేదని, ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. అమ్మవారి జాతర రాబోయే రోజుల్లో మరింత ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని కమిటీ సభ్యులు, మహిళలు తెలిపారు. బోనాల జాతరతో గ్రామ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో భాజాభజంత్రీలు బాణాసంచా కాల్పులతో గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి కీర్తనలతో మారుమోగింది.

## రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ: ఎస్వీఎస్ అప్పలరాజు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా కిర్లంపూడి ఆగస్టు 29:రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కు చంద్రబాబు నాయుడు గ్యారెంటీ ఇస్తున్నారని రాష్ట్ర టిడిపి కార్యదర్శి మహాశక్తి చైతన్య రథయాత్ర కమిటీ ఛైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు అన్నారు. కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశాలతో గ్రామ మాజీ సర్పంచ్, జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మహా శక్తి చైతన్య రథయాత్ర వైస్ చైర్మన్ డాక్టర్ పాలూరి బోసు బాబు దాపర్తి సీతారామయ్య, పాల్గొని భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను మహాశక్తి మహిళ నాయకులతో కలిసి ఇంటింటా పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు నందమూరి హరి కృష్ణ 5వ వర్ధంతి సందర్భంగా మౌనం పాటించి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడు తూ రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తం అయిపోయిందని, ప్రజల జీవితాలు కష్టాలు పాలు అయిపోయాయని, పెరిగిపోయిన నిత్యావసర వస్తువుల ధరలతో మహిళలు తమ బిడ్డలకు రెండూ పూటల కడుపు నింపే పరిస్థితి లేదని, నిరుద్యోగ యువకులకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడ ఇవ్వకుండా, యువకులను ఈ ప్రభుత్వం అనామకులుగా రోడ్ల పై వదిలేసిందన్నారు. రాష్ట్రంలో యువత గంజాయి, కొక్కయిన్ లాంటి ప్రమాదకర వ్యసనాలకు లోనవుతు వారి జీవితాలను ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాలుగా రైతులు పడుతున్న ఇబ్బందులను పరిశీలిస్తే అవి వర్ణనాతీతం అన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించి ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉండాలనే సదుద్దేశంతో చంద్రబాబు నాయుడు చదువుకునే ప్రతీ బిడ్డకు తల్లికి వందనం, పేరుతో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15000 రూపాయలు, 18 సంవత్సరాలు నిండి 59 సంవత్సరాల వరకు ప్రతీ ఆడ బిడ్డకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూపాయలు, జిల్లా వ్యాప్తంగా ఉచిత ఆర్ టి సి ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు, ప్రతీ ఇంటికి మంచి నీటి కుళాయి, రైతుకు అన్నదాత పథకం ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయల పెట్టుబడి నిధి, నిరుద్యోగ యువకులకు నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి, రాబోయే అయిదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాల రూప కల్పనే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని, బలహీన వర్గాలకు సబ్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయించి వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజల భవిష్యత్తు కు చంద్రబాబు నాయుడు గ్యారెంటీ ఇస్తున్నారని ఎస్వీఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, వీరం రెడ్డి కాశిబాబు, కొత్త కొండబాబు, సుంకవిల్లి రాజు, తూము కుమార్, పాఠం శెట్టి మురళీకృష్ణ, బోదిరెడ్ల సుబ్బారావు, సూరిశెట్టి వెంకట శివ, కాకిలేటి రాయుడు, బీసెట్టి సూరిబాబు, వంచాది నానాజీ, సుంకర వెంకటరమణ, డి ప్రసాద్, నాని, చల్లారావు, ఉల్లి సురేష్, తామరాడ గ్రామ మహిళా అధ్యక్షురాలు నీటిపల్లి శిరీష, కోట సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, నకిరేడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, గొల్లవిల్లి శ్రీదేవి, రాపాక లక్ష్మి, చెక్క మరియా, గుండుపల్లి సుజాత, గొల్లవిల్లి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని దోచేస్తున్న జగన్ మాఫియా పాలన




నూజివీడు, ఆగస్టు 28, ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు నియోజకవర్గంలో ఇసుక అక్రమ మైనింగ్ పై పట్టణంలోని మార్కెట్ యార్డులో ఇసుక ర్యాంపు వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలతో కలిసి నిరసన తెలియజేసి, సెల్ఫీ చాలెంజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో ఇసుక విక్రయాలు, ప్రభుత్వ పథకాల పేరిట వాగులు, వంకల నుంచి ఇసుక తవ్వేస్తున్నారని వాపోయారు. రీచ్‌లలో తవ్వకాలు మొదలుకుని స్టాక్ పాయింట్లకు తరలింపు, విక్రయాలు, తూకం వంటివాటిలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ విభాగాల పర్యవేక్షణ లోపం వైసీపీ నేతలు భాగస్వాములు కావడంతో అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇసుక అక్రమ వ్యాపారం మూడు లారీలు.. ఆరు ట్రాక్టర్లుగా సాగిపోతోందన్నారు. రాత్రింబవళ్లు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా అవుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని వాపోయారు. వేల టన్నుల ఇసుక వక్కదారి పడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. దోచుకునే వారికి దోచుకున్నంత అన్న చందంగా కళ్లముందే అక్రమ దందా సాగుతున్నా అధికారులు ఎవరూ నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని విమర్శించారు. టన్ను ఇసుక ధర రూ.475కు మించి అమ్మితే రెండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.2 లక్షలు జరిమానా విధిస్తామని పత్రికల్లో ప్రకటనలు ఇస్తూ ప్రతిరోజు ప్రచారం చేసుకుంటున్నారని, ఎక్కడా టన్ను రూ.475కు లభ్యం కావడంలేదని, ఎవరైనా రూ.475కే ఇవ్వమంటే దాడులకు, బెదిరింపు చర్యలకు దిగుతున్నారని వాపోయారు. ఇసుక తవ్వకాల కాంట్రాక్టును జేపీ పవర్ వెంచర్స్ లిమిటెడ్‌కు 13.05.2021 న అప్పగిస్తూ ఒప్పందం చేసుకున్నారని, ఈ ఒప్పందం 12.05.2023తో ముగిసిందన్నారు. 06.06.2023న జేపీ వెంచర్స్ జీఎస్టీ నెంబర్‌ను సస్పెండ్ అయినా, అగ్రిమెంట్ ముగిసినా, జీఎస్టీ నెంబర్ సస్పెండైనా, అదే కంపెనీ పేరుతో, అదే జీఎస్టీ నెంబర్‌తో దొంగ వే బిల్లులు ఇచ్చి మరీ ఇసుక అమ్మకాలు ఎలా సాగుతున్నాయి? ఆన్ లైన్ బిల్లులు ఇవ్వాల్సిన చోట ఉత్తుత్తి బిల్లులు ఇచ్చి ఇసుక వ్యాపారం సాగుతోందని విమర్శలు సంధించారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా, చేతి రాత బిల్లులతో నగదు చెల్లింపులు మాత్రమే జరుగుతున్నాయన్నారు. నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు లేకున్నా ఇసుక అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారని, భారీ యంత్రాలను నదిలోకి దించి నదీ గర్భాన్ని తొలిచేసినా ఎటువంటి చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతించిన సరిహద్దులను చెరిపేసి నదిలోకి తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. వ్యవసాయ, గనులు, భూగర్భజల, రెవెన్యూ శాఖల ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన మీదట ఆయా ప్రాంతాలను బట్టి ఎన్ని రోజులు? ఎంత లోతు? ఎన్ని క్యూబిక్ మీటర్లు? ఎలా ఇసుక తీయాలి (మాన్యువల్/యంత్రాలు)? అన్న మార్గదర్శకాలను సూచిస్తుందన్నారు. ఎక్కడైనా 1.5 మీటర్ల లోతుకు మించి ఇసుక తవ్వకాలకు అనుమతి ఉండదన్నారు. ఒకచోట అనుమతులు తీసుకుని.. మరోచోట తవ్వకాలు చేవడుతున్న అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా 5 మీటర్ల నుంచి 8 మీటర్ల వరకు ఇసుక తవ్వేస్తున్నారని వివరించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అదీ సీసీ కెమెరాల నీడలోనే ఇసుక తవ్వకాలు, రవాణా చేయాలన్న నిబంధనలను పట్టించుకోకుండా సీసీ కెమెరాలు లేకుండా రాత్రింబవళ్లు తవ్వకాలు సాగిస్తున్నారని తెలిపారు. పది టైర్ల లారీల్లో 20 టన్నులు(10.5 క్యూబిక్ మీటర్లు), 12 టైర్ల లారీలో 22.5 టన్నులు(13 క్యూబిక్ మీటర్లు), ఒక్కో వేబిల్లుపై లారీలో 21 టన్నులకు మించి(12 క్యూబిక్ మీటర్లు) ఇసుకను నింపకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కారని తెలిపారు. ఇసుక మాఫియా 14 టైర్ల లారీల ద్వారా ఏకంగా 60 టన్నుల (37.50 క్యూబిక్ మీటర్లు) వరకు ఇసుకను నింపి నిబంధనలను ఉల్లంఘిస్తోందన్నారు. యంత్రాలతో పరిమితికి మించి తవ్వకాలు, పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని, అక్రమ తవ్వకాల వల్ల స్థానికంగా భూగర్భ జలాలు ప్రభావితమవుతున్నాయన్నారు. రాను రాను భూగర్భ జలాలు తగ్గిపోతుండడంతో సాగు – తాగు నీటికి సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయ ఎఓ కి, నూజివీడు మండల తహసిల్దార్ కి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, నియోజవర్గ తెలుగురైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బాణావతు బద్రునాయక్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి గద్దె రఘుబాబు, ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గోగినేని మధు కిరణ్, కౌన్సిలర్ దాసరి స్వామి, కాటేపల్లి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, కందుపల్లి చెన్నారావు, వర్ల కృష్ణ, నూజివీడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బడిపాడి ప్రభాకర్ రావు, తల్లిబోయిన సత్యనారాయణ, కొలుసు శివ, కాటేపల్లి సత్యనారాయణ (పెదబాబు), పట్టణ నాయకులు చీపు రాంప్రసాద్, నల్లిబోయిన కోటేశ్వరరావు, గొల్లపల్లి సాయి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్( డి యస్ యఫ్) ఆదోని డివిజన్ నూతన కమిటీ ఏర్పాటు

ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ఈరోజు ఆర్ట్స్ కాలేజ్ లో డి యస్ యఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ సమావేశాని ఉద్దేశించి డి యస్ యఫ్ జిల్లా అధ్యక్షుడు రాజు జిల్లా ఉపాధ్యక్షులు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ......




ఆదోనిలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ విచ్చల విడిగా జరుగుతుంది ఇంత జరుగుతున్నా కూడా లిఆదోనిలో ఉన్నటువంటి ఒక్క ప్రైవేట్ స్కూలు పై కన్నెత్తి చూడని విద్య అధికారులు ఆ స్కూల్ పై విచారణ జరపడానికి ఎందుకు అంత భయం విద్య అధికారులు యల్ కె జి విద్యార్థులు కు ఏకంగా 18000 వేలు ఫీజులు వసూలు చేస్తున్న కుడా ఎందుకు విచారణ జరపలేరులి. విద్యార్థుల నుండి ఫీజులు రూపంలో దోచుకుంటున్న పరిస్థితి ఏర్పడింది ఎందుకు అంత ఫీజు తీసుకుంటారు సార్ అని అడిగితే సీఎం తెలుసు మినిస్టర్ తెలుసు వాళ్లు తెలుసు వీళ్లు తెలుసు అని చెప్తూ ప్రభుత్వ నియమాలను తుంగలో తొక్కుతున్న పరిస్థితి ఏర్పడింది. ఫీజులు పట్టిక లేకుండా ఫీజులు వసూలు చేస్తున్నారు ఇంత జరుగుతున్నా కూడా విద్య అధికారులు పట్టించుకోరు ఎందుకోసం విద్యాధికారులు ఆదోనిలో ఉండే ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లపై కన్నెత్తి చూడటం లేదు రాష్ట్రంలో ఏ ప్రైవేట్ స్కూలు కు వర్తించని జీవోలు తీసుకువచ్చి యల్ కె జి విద్యార్థులకు ఏకంగా 18 వేల వసూలు చేయడం ఎంతవరకు కరెక్ట్ ఆ స్కూల్ పై త్వరలో డి యస్ యఫ్ అధ్వర్యంలో విచారణ జరిపి తల్లిదండ్రులతో విద్యార్థులతో నివేదిక తీసుకొని ఉన్నత విద్య అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని వారు మాట్లాడటం జరిగింది. అదే విధంగా ఆదోనిలో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్టల్స్ కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అనంతరం ఆదోని డివిజన్ అధ్యక్షుడు సురేష్ కార్యదర్శి ఇస్మాయిల్ అలాగే 20 మందితో డి యస్ యఫ్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది

## 120 అడుగుల జాతీయ పతాకం ప్రదర్శన




ముసునూరు, ఆగస్టు 28, ప్రజాపాలన ప్రతినిధి:జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం, ఇస్రో తడాఖా– భారత్ ధమాకా, చంద్రయాన్ విజయవంతం సందర్భంగా 120 అడుగుల జాతీయ జెండా తో ముసునూరు మండలంలోని రమణక్కపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పిడి, కోచ్ వాకా నాగరాజు మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థులు శ్రద్ధ వహించి ముందడుగు వేస్తే బంగారు భవిత సొంతం అవుతుందన్నారు. తెలుగు భాష పట్ల మక్కువతో ప్రావీణ్యత సాధిస్తే మరిన్ని భాషలు సులభతరంగా నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. చంద్రయాన్ ప్రయోగం వంటి విజ్ఞానవంతమైన సైన్స్ విశేషాలను విద్యార్థి దశ నుండి అవగాహన ఏర్పరచుకోవడం వలన గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగేందుకు పునాది ఏర్పడుతుందన్నారు. జాతీయ త్రివర్ణ పతాకం విశిష్టతను విద్యార్థులకు, ప్రజలకు వివరించడం జరిగింది. జై భారత్ మాత, తెలుగు భాషకు వందనాలు వంటి నినాదాలతో గ్రామంలోని ప్రధాన రహదారిలో వెంబడి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

# గోల్డ్ మెడల్ స్వీకరించిన డా.ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: నిబద్ధతతో,నిత్య విద్యార్థిగా చదువును కొనసాగిస్తూ, జ్ఞాన సముపార్జనకు,విద్యా దాహంతో నిరంతర పరితపిస్తూ, సరస్వతీ పుత్రునిగా మనందరికీ సుపరిచితుడు,వివేకానంద విద్యా సంస్థల అధినేత డా. ఒమ్మి రఘురామ్ ఈరోజు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో, డా.హెచ్ హెచ్ డైక్మెన్ అండ్ డా.ఎస్. జాన్ డేవిడ్ ఆడిటోరియం లో జరిగిన 39 మరియు 40 వ స్నాతకోత్సవంలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్, సోషల్ వర్క్ విభాగంలో గోల్డ్ మెడల్ ను గౌరవ రాష్ట్ర గవర్నర్ కె. అబ్దుల్ నజీర్, రామన్ మెగసేసే అవార్డు గ్రహీత పాలగుమ్మి సాయినాధ్, న్యాక్ డైరెక్టర్ గణేషన్ కన్నాభిరన్ , రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య పొట్టేటి రాజశేఖర్ గారి చేతుల మీదుగా అందుకున్నారు. రఘురామ్ ఇప్పటికి వివిధ విభాగాలలో 23 డిగ్రీ పట్టాలు పొంది, మరో రెండు పీజీ డిగ్రీలు చదువుతున్నారు. గతంలో ఆంధ్రా విశ్వ విద్యాలయం నుండి మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ నందు గోల్డ్ మెడల్ సాధించారు. నిత్య విద్యార్థిగా తన విద్యా ప్రయాణం కొనసాగిస్తూ, జగ్గంపేట పరిసర ప్రాంత విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అతి తక్కువ ఫీజులతో వివేకానంద విద్యా సంస్థ ల ద్వారా చదువును అందిస్తూ విద్యాదాతగా ప్రసిద్ధి చెందారు. రాజకీయాలలో తనదైన శైలిలో కొనసాగుతూ, ప్రజా సేవలో, సామాజిక సేవలో నీతి, నిజాయితీలతో, నిబద్ధతతో కొనసాగుతున్నారు. సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి, జాతి నిర్మాణానికి యువతను మేలుకొల్పడానికి రఘురామ్స్ గాంధీగిరి యూ ట్యూబ్ ఛానల్ ద్వారా నిరంతరం ప్రయత్నిస్తూ ఉన్నారు. మంచి వ్యక్తిగా,అందరితో ఎంతో ఆప్యాయతగా ఉండి, ఎదిగేకొద్ది ఒదిగి ఉండే రఘురామ్ కు గోల్డ్ మెడల్ రావడంతో పలువురు ప్రముఖులు,రఘురామ్ అభిమానులు,జగ్గంపేట ప్రజలు రఘురామ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.రఘురామ్ జీవితం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తి దాయకమని, భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పలువురు అభిలషించారు.

## ఇసుక దోపిడీపై తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్‌లలో వినతిపత్రం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



చందర్లపాడు ఆగస్టు 29 ప్రజాపాలన ప్రతినిధి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఇసుక దోపిడీపై పోలీస్ స్టేషన్లో ఎ స్సై రామకృష్ణకు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దా ర్ కు అరికట్టాలని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం ఈ పార్లమెంటు పరిధిలోనే నెలకి 30 కోట్లు వె ళుతున్నాయి అంటే రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కోట్లు వె ళ్తున్నాయో మనం అర్థం చేసుకోవచ్చున్నారుఅదేవి ధంగా దేశంలో ఏ సీఎం మీద వేయని ఫైను ఎన్.జి.టి వారు మన రాష్ట్ర సీఎం మీద వేశారు అది నిజంగా సి గ్గుచేటు ఇప్పటివరకు ఎక్కడ ఫైన్ పడలేదు ఈ జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 1500 కోట్లు పైన వేసిందం టే మన రాష్ట్రంలో ఏ విధంగా ఇసుక దోపిడీ జరుగు తుందో మనం అర్థం చేసుకోవాలన్నారు సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చింది రీచెస్ లను పూర్తిగా ఆపేయ మని తీర్పు ఇచ్చింది. అయినా గాని కోర్టులు అంటే లెక్క లేవు చట్టాలంటే లెక్క లేవన్నారునిన్న సిఐ అ డ్డగోలుగా మా మీదే కేసులు పెడతామని బెదిరిస్తారు. అక్రమ ఇసుక రవాణా పై మాత్రం ఏమి చర్యలు లేవు. మాపై కేసులు పెట్టడం వల్ల ఏమి లాభం. అక్రమ ఇసు క రవాణా దారులపై కేసులు పెట్టండి మీకు చేతనైతే అక్రమ ఇసుక రవాణాను ఆపండన్నారు ఈ ఇసుక దోపిడీని ఆపకపోతే పోరాటానికి సిద్ధమవుతామని ఆమె హెచ్చరించారు.

## బసవా వినయ్ కు ఎగ్జిక్యూటివ్ కమిటీలో స్థానం



నూజివీడు, ఆగస్టు 28, ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీలో నియమితులైనట్లు బసవా వినయ్ తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ మంగళవారం నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్అప్పారావు ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి శాసనసభ్యులను దుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయటానికి శాసనసభ్యులు, సీనియర్ నాయకులు సహకారంతో మరింత కృషి చేస్తామని తెలియజేసారు. అదేవిధంగా ఏలూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీలో నియమితులు సహకరించిన చంటి నాయన కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బసవా రామకృష్ణ, మాజీ పిఏసిఎస్ కిరణ్, మాజీ కౌన్సిలర్లు తవిడిశెట్టి అశోక్, కొడవటి రాంబాబు, తల్లారి సతీష్, మేస్పం ప్రసాద్, జై భీమ్ యువసంగం ప్రెసిడెంట్ తాడేపల్లి ఆంధ్రూస్ పాల్, నూజివీడు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 31న స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పిడుగురాళ్లలో జాబ్ మేళా



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 29 (ప్రజా పాలన ప్రతినిధి. ):డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మిని జాబ్ మేళను నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు మాట్లాడుతూ. లోతేటి శివ శంకర్ IAS, జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వారి అధేశాలమేరకు ఆగష్టు నెల 31-08-2023 వ తేదిన, ఏపీ ఎస్ ఎస్ డి సి స్కిల్ హబ్ , గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, రసూల్ పేట, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా నందు జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మిని జాబ్ డ్రైవ్ ను పల్నాడు జిల్లా పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 5 కంపెనీలు పాల్గొంటున్నాయి, ఉదాహరణకు పల్నాడు హాస్పిటల్, ఫిన్ కెర్ బ్యాంక్, తోషిబా మరియు పల్నాడు ఒయాసిస్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 10,000 - 30,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-35 సం.ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.

చిరునామా:

తేదీ :- 31-08-2023

సమయం :- ఉదయం 9:30 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగును.

స్థలం :- APSSDC స్కిల్ హబ్ , గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, రసూల్ పేట, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా

సంప్రదించవలసిన నంబర్లు: పి. శ్రీకాంత్ - 9492158153 ఔత్సాహిక యువతి యువకులు ముందుగా www.apssdc.in అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని గమనించగలరు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా తండ్రి నగరం భాస్కర్ బాబుకి సుప్రీం కోర్టులో ఊరట



ప్రజాపాలన ప్రతినిధి శ్రీకాళహస్తి :మార్చ్ 29 న చిందేపల్లి గ్రామ రోడ్డు సమస్య కోసం నిరాహార దీక్ష చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా గారితో పాటు వారి భర్త ,తల్లి తండ్రులతో పాటు 20 మంది నాయకులు, గ్రామస్థులపై పోలీసులు 14 సెక్షన్లు 307 %ఉ రాజ/రూ% తో అక్రమ కేసులు పెట్టడం జరిగింది.లి స్థానిక ఎమ్మెల్యే ప్రోద్భలంతో పోలీసులు పథకం ప్రకారం 307, %రాజ /రూ% సెక్షన్లు పెడుతూ ,ఉద్దేశ పూర్వకంగా కంప్లైంట్ లో వినుత గారి భర్త, తండ్రి పై డైరెక్ట్ అభియోగాలు పెట్టడంతో ముందస్తు బెయిలు రానివ్వకుండా హై కోర్ట్ నందు ఈ వైసీపీ ప్రభుత్వం తరపున తీవ్రంగా అభ్యంతరాలు పెడుతూ 3 సార్లు హై కోర్టు నందు బెయిల్ డిస్మిస్ అయ్యేలా చెయ్యడంతో సుప్రీం కోర్టును ఆశ్రయించడం జరిగింది. లిగౌరవ సుప్రీంకోర్టు లో వినుత గారి తండ్రి భాస్కర్ బాబు గారికి ఈరోజు బెయిలు మంజూరు కావడంతో 5 నెలల తరువాత స్వగ్రామం రేణిగుంట కి రావడంతో జనసేన పార్టీ నాయకులు, భాస్కర్ గారి శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున రేణిగుంట యన్.టి.ఆర్ సర్కిల్ వద్దకి విచ్చేసి పూలమాలలతో దుస్సాలువతో సత్కరించి ఘనస్వాగతం పలికారు.కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి పాలూరు మునికుమార్, మండల ఉపాధ్యక్షులు వాకాటి బాలాజీ, నాయకులు దేవలం జగదీష్, పార్థసారథి, త్యాగరాజులు, భాగ్య లక్ష్మి, ఉమామహేశ్వరి, జ్యోతి కుమార్, తోట ముకేష్ ,పసుపులేటి మునిరత్నం ,నాథముని, వెంకటేష్ జనసైనికులు రాజ్ కుమార్, గాంధీ , గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గిడుగుకాక పూల హారం



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : పాపా నాయుడు పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఉమ , అధ్యాపకులు గిడుగు చిత్ర పటానికి పూలహారం వేసి నివాళు లర్పించారు.ఉమ మాట్లాడుతూ"అర్థం కాని గ్రాంథిక భాష వ్యర్థమని, వాడుక భాషనే అన్ని చోట్లా వాడాలని ఉద్యమించిన పిడుగు-గిడుగు రామమూర్తి పంతులు అని కొనియాడారు.బడి భాష-ఇంటి భాష వేరు వేరుగా ఉండరాదని, రెండు చోట్ల వాడుక భాషే ఉండాలని పోరాడాడన్నారు .లికళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ"నేటి తెలుగు పరిస్థితిని కాపాడడానికి-గిడుగు ప్రతి విద్యార్థికి స్ఫూర్తిగా నిలవాలన్నారు ఆనాటి గ్రాంథిక ,ఛాందస పండితుల్ని సమర్థంగా ఎదుర్కొన్నారన్నారు.సవర భాషకు సేవ చేశాడన్నారు.సవర-తెలుగు-ఇంగ్లీష్ నిఘంటువు రాశాడని, వారి భాషాసేవను కొనియాడారు.చరిత్ర అధ్యాపకులు రాఘవరెడ్డి తెలుగు భాషను ఏటికి ఎదురీదైనాకాపాడుకోవాలని పిలుపునిచ్చారు.వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జలగం రామాంజులు మాట్లాడుతూ"ప్రధాని మోడీ కూడా తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మన తెలుగు జాతిని ఉత్తేజ పరిచాడన్నారుగిడుగు వాడుక భాషకు చేసిన సేవల్ని కొనియాడారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా పాపానాయుడుపేట హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు నవీన్ కుమార్, ప్రహ్లాద గారు పాల్గొన్నారు.లిఈ కార్యక్రమంలో వెంకటసుబ్బమ్మ, సువర్ణ,ఎన్వీ సురేష్,శంకరప్ప, అమరేశ్వర రెడ్డి,వై.వి.రాధ, నారాయణ రెడ్డి, మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## పాపానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్న తిరుపతి జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఎం.ఆనంద రెడ్డీ



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :29 ఆగస్టు 2023 వ తేదీ మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపానాయుడుపేటలో తెలుగు భాష దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి అయినా ఆనంద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడల పట్ల ఉత్సాహం చూపించి, మానసిక ఉల్లాసాన్ని పొందాలి. అలాగే మాతృభాషపై పట్టు సాధించుకోవచ్చని భావవ్యక్తీకరణ పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. ఆటల్లో ఉల్లాసంగా చురుకుగా పాల్గొంటే మానసికంగా దృఢత్వం పొందుతారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ కుమార్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నిర్వహించిన మాతృభాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలు నిలిచిన విద్యార్థులకు, బహుమతులు, ప్రశంసా పత్రాలు తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఆనంద రెడ్డి మరియు ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎం లలిత కరుణాకర్ గారు మరియు మాజీ సర్పంచ్ శ్రీ తంబా సుబ్రహ్మణ్యం ఇంకనూ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# యువగళం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం, ఆగస్టు 29 (ప్రజాపాలన ప్రతినిధి) : జనగళమే యువగళమై లోకేష్ పాదయాత్ర ముందుకు సాగుతుందని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. మంగళవారం చింతలపూడి నియోజకవర్గంలో జరుగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి బండారు పాల్గొన్నారు. 198 రోజులుగా పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ లక్షలాది ప్రజలను నేరుగా కలుస్తూ, వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, వారిలో భరోసా నింపుతూ, ఆ ప్రాంత సమస్యలను పరిశీలిస్తూ యువగళం పాదయాత్రతో నారా లోకేష్ దూసుకెళ్తున్నారని అన్నారు. యువనేత అడుగుపెట్టిన ప్రతిచోట అనూహ్య స్పందన కనిపిస్తోందని అందరి సమస్యలను ఓపిగ్గా వింటూ సాగుతున్న ఈ పాదయాత్ర తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి తొలిమెట్టు అనడంలో సందేహం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిటికెల రామ్మోహనరావు, కొట్టు పండు, తంగెళ్ళ నాగేశ్వరరావు, రేవు ప్రభుదాస్, కొండేటి శ్రీనివాస్, మెరుగుమువ్వల రాంప్రసాద్, చాగంటి సురేష్, అందే సత్యనారాయణ, అడిదెల డానియల్, తిరుమాని సుబ్బు, నడిపూడి కృష్ణ, మోసుగంటి శేఖర్, రెడ్డిం శ్రీను, గన్నవరపు శ్రీను, నడిపూడి శ్రీను, పులపర్తి దత్తు యూత్, పులపర్తి సతీష్, దేవా చింతయ్య, కవురు రంగ, గుబ్బల మహేష్, చామకురి శ్రీను, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషను మర్చిపోవద్దు: సామినేని విమలభాను



జగ్గయ్యపేట ఆగస్టు 29 ప్రజా పాలన ప్రతినిధి:స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నందు గిడుగు వెంక ట రామమూర్తి 160వ జయంతి పురస్కరించుకొని జరిగిన మాతృభాషా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా సామినేని విమలభాను ఫౌండేషన్ చైర్మ న్ శ్రీమతి సామినేని విమలభాను పాల్గొన్నారుఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ పలు ఉద్యమాలకు ప్ర సిద్ధి చెందిన శ్రీకాకుళం లో జన్మించిన గిడుగు వెంకట రామమూర్తి వ్యవహారిక భాష ఉద్యమానికి నాంది ప లికిందని అన్నారు.ఆయన రోజుల్లో ప్రజలు మాట్లాడే వ్యవహారిక భాషలో కాకుండా గ్రాంథిక భాషల్లోనే పా ఠ్యపుస్తకాలు ఉండేవన్నారు. ఆయన చేసిన ఉద్యమ ఫలితంగానేవ్యవహారికభాషసాధ్యమైందన్నారు.నేడు వ్యవహారిక భాషలో అన్ని పాఠ్య పుస్తకాలలో వ్యవ హారిక భాషలోనే ముద్రిత మవుతున్నాయని అన్నా రు.విద్యార్థులు తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను గౌరవించాలని తోటి వారి పట్ల సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాధవి లత,స్టాఫ్ సెక్రటరీ కరుణాకర్,తెలుగు ఉపా ధ్యాయులుశ్రీహరి, నాగమణి, సౌందర్య, రాధాకృష్ణ,సంజీవరావు,బేబీ శాంతి తదితరలు పాల్గొన్నారు.

## 28వ రోజు రాజన్న ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వవిప్,సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్టు 29 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణం,నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యం నందు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సా మినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరంతరం జరిగే రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి రామిని ఉపేంద్ర రెడ్డి కూతురు అనుపమ పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమా న్ని కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శా స నసభ సభ్యులు సామి నేని ఉదయభాను ప్రారంభించారుఈ సందర్భంగా ఉదయభానుమాట్లాడుతూఅభాగ్యులకు, అనాథలకు,నిరుపేదలకు,జగ్గయ్యపేట పట్టణానికి వివిధ పనుల మీద వచ్చే వారి ఆకలని తీర్చడానికి ఈ రాజన్న ఉచి త భోజనం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు.

## ప్రజలంతా చల్లగా ఉండాలమ్మా.. గంగమ్మను ప్రార్థించిన పులివర్తి నాని..

**అమ్మవారికి సారె సమర్పించిన చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి**



తిరుపతి, మంగళం (తిరుపతి రూరల్), ఆగస్టు 29 (ప్రజాపాలన న్యూస్): ప్రజలంతా చల్లగా ఉండాలని గంగమ్మను ప్రార్థించారు చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని. తిరుపతి రూరల్ మండలం, మంగళం పంచాయతీ, నారా చంద్రబాబు నాయుడు కాలనీలో జరుగుతున్న గంగమ్మ అమ్మవారి జాతర వేడుకలకు ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఎన్జీబీ కాలనీకి చేరుకున్న పులివర్తి నానికి తెలుగుదేశం నాయకులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి గంగమ్మ అమ్మవారికి సారెను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆరోగ్య అష్టైశ్వర్యాలతో ఉండేటట్లు చూడాలని గంగమ్మను ప్రార్థించి నట్లు తెలిపారు.

## సెప్టెంబర్ 4వ తేదీన తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవం

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అంబటి**



సత్తెనపల్లి : ప్రజాపాలన ప్రతినిధి: గత ప్రభుత్వం అసంపూర్తిగా నిలిపివేసిన తహసీల్దార్ కార్యాలయ భవనం రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు చొరవతో నిర్మాణం పూర్తి చేసుకుంది. సెప్టెంబర్ 4వ తేదీన ఉదయం 10 గంటలకు మంత్రి అంబటి రూ. 1.2 కోట్ల నిధులతో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం, నైపుణ్య శిక్షణభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ.17.5 లక్షల నిధులను అంబటి చొరవ తీసుకొని మంజూరు చేయించారు. త్వరలో ప్రహరీ గోడ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని నాయకులను, అధికారులను మంత్రి ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పట్టణ, రూరల్ మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్లు రాయపాటి పురుషోత్తమరావు, సహారా మౌలాలి, పక్కాలా సూరిబాబు, పల్నాడు జిల్లా వాణిజ్యభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, తహసీల్దార్ సురేష్ నాయక్, కమిషనర్ కొలిమి షమ్మి, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు

## గడప గడపలో అపూర్వ స్వాగతం

**గ్రామ దేవతలకు పూజలు చేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**



తిరుపతి జిల్లా, రామచంద్రాపురం మండలం, ఆగస్టు 29, (ప్రజాపాలన న్యూస్): రామచంద్రపురం మండలం నెత్తకుప్పం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. డప్పులు కొట్టి.. టపాకాయలు పేల్చి.. పూల వర్షం కురిపిస్తూ.. జేజేలు పలుకుతూ యువత గ్రామ



శివార్ల నుంచి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి విజయం కలగాలని ప్రార్థించారు. ఆ తర్వాత గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం నాలుగు ఏళ్లుగా అందించిన సంక్షేమం పథకాలను వివరిస్తూ స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. సంక్షేమ జాబితాను చేత బట్టుకుని ఇంటి ముందు నిలబడ్డ హర్షిత్ రెడ్డికి హారతులతో స్వాగతం పలికి మహిళలు ఆత్మీయతను పంచుకున్నారు. కరోనా వంటి కష్టంలో నేనున్నానని భరోసా కల్పించిన చెవిరెడ్డి కుటుంబం పట్ల అక్కడి గ్రామస్తులు సానుకూలత వ్యక్తం చేస్తూ వచ్చే ఎన్నికలలో మోహిత్ రెడ్డి విజయానికి కష్టపడి పనిచేస్తామని మాట ఇచ్చారు. గడప గడపకు వెళ్లి జనంతో మమేకమైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి దృష్టికి తెచ్చిన సమస్యలను అక్కడి అధికారులతో కలిసి చర్చించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 31న తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నరసరావుపేటలో భారీ పాదయాత్రను విజయవంతం చేద్దాం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 29 (ప్రజా పాలన ప్రతినిధి.): యువగళం పాదయాత్ర ఈనెల 31న 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా సంఘీభావంగా నరసరావుపేటలో భారీ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు డా.చదలవాడ అరవింద బాబు తెలిపారు. మంగళవారం నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్య నాయకులతో సమావేశం డాక్టర్ చదలవాడ అరవింద బాబు నాయకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ నారా లోకేష్ బాబు యువ గళం పాదయాత్ర ఈనెల 31న 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా సంఘీభావంగా 31న గురువారం సాయంత్రం 4 గంటలకు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పలనాడు బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ పాదయాత్ర జరుపుతున్నట్టు తెలియజేశారు ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు అలాగే నారా లోకేష్ బాబుయువగళం పాదయాత్ర కి ఎన్ని అడ్డంకులు సృష్టించిన దాటుకుంటూ ధైర్యంగా ముందుకు సాగుతున్నారు అంతేకాకుండా యువగళం పాదయాత్ర వల్ల ఓటింగ్ శాతం పెరిగింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నలపాటి రామచంద్ర ప్రసాద్ , రాష్ట్ర కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్ , ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్ , ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మీరావలి ,రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు శాఖమూరి మారుతి , రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ , నరసరావుపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్ , నరసరావుపేట పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి , నరసరావుపేట నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మాబు ,పట్టణ అధ్యక్షులు కడియాల రమేష్ , మండల అధ్యక్షులు విశ్వేశ్వర రావు , సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు అవసరమైన అన్ని వసతులను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 29 (ప్రజా పాలన ప్రతినిధి.): పట్టణ ప్రజలకు అవసరమైన అన్ని వసతులను కల్పించటమే ప్రభుత్వ లక్ష్యమని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నరసరావుపేట పట్టణంలోని 29, 30వ వార్డుల్లోని 45 లక్ష రూపాయలతో సీ.సీ రోడ్డు, డ్రైనేజీ, వాటర్ లైన్, పలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .మంగళవారం నరసరావుపేట పట్టణంలోని సుమారు 45 లక్షల రూపాయల వ్యయంతో 29, 30వ వార్డుల్లోని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా పార్టీ నేతలతో మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి 29, 30వ వార్డు అనగా కోట సెంటర్ లోని సింధు %డ% హిందూ అపార్ట్మెంట్ వద్ద, ఏనుగుల బజార్, మహాలక్ష్మి చెట్టు, ఆవుల నత్రం వెనక బజార్ పరిసర ప్రాంతాల్లో గడపబిగడపకుబిమనబిప్రభుత్వం నిధులతో నూతనంగా నిర్మించబోయే సీ.సీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలు, వాటర్ లైన్ పలు శంకుస్థాపన కార్యక్రమములు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అవసరమైన అన్ని వసతులను కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. నరసరావుపేట పట్టణంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనుల ముఖ్యంగా సిసి రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. అధికారులు మరి స్థానిక ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ విద్యుత్ అధికారులు మరియు మునిసిపల్ సిబ్బంది వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ వార్డు ఇంచార్జ్ లు వార్డు సచివాలయ సిబ్బంది పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం: డాక్టర్ రాజ్యలక్ష్మి



నరసాపురం, ఆగస్టు 29 (ప్రజాపాలన ప్రతినిధి) : జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భాలను పురస్కరించుకొని మంగళవారం ఇంటర్నేషనల్ యునైటెడ్ కాపు వనిత క్లబ్, నరసాపురం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ఏడవవార్డులో ఉన్న బాలికోన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవం, మరియు తెలుగు భాష దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, కాపు వనిత క్లబ్ రీజనల్ చైర్ పర్సన్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మంచి ఆరోగ్యానికి దోహదం చేస్తాయని అన్నారు. తెలుగు భాష అమ్మతో సమానమని తెలుగు భాషను మర్చిపోతే అమ్మని మర్చిపోయినట్లేనని అన్నారు. ప్రతీ విద్యార్థిని తల్లిదండ్రులను మమ్మీ డాడీ అనికాకుండా అమ్మ నాన్న అని పిలవాలని విద్యార్థులకు సూచించారు. కాపు వనిత క్లబ్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలను కూడా అందించాలని అన్నారు. గెలుపొందిన విద్యార్థినులకు కాపు వనిత క్లబ్ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ సెక్రటరీ బండి నాగవెంకట స్వర్ణలత, ట్రెజరర్ రంగినీడి భరణి, పుప్పాల ఉషాకమల, పుప్పాల శశికళ, ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ వీరాస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినులు పి అక్షయ, టి జాహ్నవి, వి సిరివల్లి, కె.శాంతి, కె. తనీషావర్మ, ఎం. అర్చన, వి జోత్స్న, టి. మేఘన, జ్ఞానేశ్వర్, పి. తన్విదుర్గ, జి .పావని, ఎ.దుర్గా, జి. దేవి, డి. రూపేష్ లకు బహుమంతులు అందజేశారు.

## వేడుకగా బాలగంగమ్మ జాతర

**తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పణ**



తిరుపతి, ఆగస్టు 29, (ప్రజాపాలన న్యూస్): తిరుపతి రూరల్ మండలం మంగళం - 2 పరిధిలో కొలువుదీరిన బాలగంగమ్మ జాతర సందర్భంగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పించారు. మంగళవారం అమ్మవారి జాతర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సారె తో విచ్చేసిన మోహిత్ రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఊరేగింపుగా మోహిత్ రెడ్డి ఆలయం వద్దకు చేరుకున్నారు. ముందుగా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆనక అర్చకులకు సారెను అందజేశారు. సారెను అర్చకులు అమ్మవారికి ధరింపజేశారు. ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు మోహిత్ రెడ్డి కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంగళం ప్రజలను వెన్నంటే ఉంటూ చల్లగా చూడాలని బాల గంగమ్మ ను మోహిత్ రెడ్డి ప్రార్థించారు. మోహిత్ రెడ్డి వెంట నాయకులు పార్టీ డివిజన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, సర్పంచ్ వరలక్ష్మీ, రాంబాబు, పంచాయతీ అధ్యక్షులు హరికృష్ణ, ఉప సర్పంచ్ లక్ష్మీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ కోటేశ్వరమ్మకు వైయస్సార్ బీమా పథకం



పల్నాడు జిల్లా నరసరావుపేట ఆగస్టు 29 (ప్రజాపాలన ప్రతినిధి.): శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు , మంగళవారం తెల్లవారుజామున స్థానిక క్రిస్టియన్ పాలెం కాల వ బజార్ నందు మరణించిన కాల్వ కోటేశ్వరమ్మకు వైయస్సార్ బీమా పథకం కింద సుమారు లక్ష రూపాయలు వైయస్ఆర్ బీమా పథకం కింద సచివాలయం శాంక్షన్ చేసినారు అందులో భాగంగా ఈరోజు అంత్యక్రియలు నిమిత్తం సుమారు పదివేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా వైయస్సార్ బీమా పథకం శాంక్షన్ చేసినందుకు మన ముఖ్యమంత్రి గౌరవనీయులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు మన శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారికి ఎస్సీ సామాజికవర్గము తరపున వందనములు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందులఎజ్రా ,మల్లెల అశోక్ ,పంగులూరు విజయ్ కుమార్ వార్డు కన్వీనర్ కుక్కల పాలు, సచివాలయం సెక్రటరీ షేక్ సుభాని పాల్గొనడం జరిగింది

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయండి

**ప్రకృతి వనరులను కాపాడండి. టిడిపి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఆగస్టు 29 (ప్రజాపాలన న్యూస్): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఇసుక దోపిడీపై టిడిపి మూడు రోజులు దీక్షలను చేపట్టడం జరిగింది అందులో భాగంగా రెండవ రోజు చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని స్థానిక ఎమ్మార్వోకి మరియు ఎస్ఐకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివర్తి నాని మాట్లాడుతూ ఏపీలో ఎన్జీటీ ఇచ్చిన నిషేధాజ్ఞలు ఉల్లంఘించి అధికార వైసిపి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ప్రకృతి వనరులను కాపాడండి అంటూ ప్రభుత్వాలు వొస్తుంటాయి !! పోతుంటాయి!! మనం వ్యవస్థకు న్యాయం చేయాలన్నారు. మానవుడికి ప్రకృతి ప్రసాదించిన సహజ వనరు ఇసుక ..,అటువంటి ఇసుక అక్రమ రవాణాకు గురవుతున్న నేపథ్యంలో దానికి అడ్డుకట్టవేయాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## వై.ఎన్ లో తెలుగు- వెలుగు సాహితీ కార్యక్రమం



నరసాపురం, ఆగస్టు 29 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై.యన్ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు వెలుగు సాహితీ కార్యక్రమంలో భాగంగా గిడుగు వేంకట రామమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగు భాష వారోత్సవముల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. కనకారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యక్ష ఉపన్యాసములో గిడుగు వారి జీవన రేఖలను పరిచయం చేసారు. ప్రధాన వక్త ఇండియన్ బ్యాంకు విశ్రాంత డిప్యూటీ జోనల్ మేనేజర్ కొప్పర్తి రాంబాబు "కథ.. కమామీషు" అనే సాహిత్య ప్రక్రియ గురించి ప్రసంగించారు. కథ క్లుప్తంగా జీవిత అంశాలను స్పృశించేదిగా ఉండాలని చెబుతూ, కొన్ని ఉత్తమ కథలను ఊటంకించారు. సభలో కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, వైస్-ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీ రామారావు, చేగొండి సత్యనారాయణ మూర్తి, రెడ్డప్ప ధవేజీ తదితరులు గిడుగు రామమూర్తి సాహిత్య సేవను కొనియాడారు. ఈ కార్యక్రమములో తెలుగు శాఖాధ్యక్షులు వై. వేంకటేశ్వర రావు, అధ్యాపకులు యస్. యాకోబు, సి.హెచ్, సాయికృష్ణ, డీన్ గంథం రామకృష్ణ, సంస్కృత శాఖాధ్యక్షులు డా.కె.వి.ఆర్.బి. వరలక్ష్మి, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. సభ అనంతరం వివిధ అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. సాహిత్యములో నిష్ణాతులైన పలువురు పండితులకు సన్మానం నిర్వహించారు.

## మేకల పరమేశ్వరరావు కుటుంబ సభ్యులకు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పరామర్శ



నందిగామ ఆగస్టు 29 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం పదవ వార్డు పాత కరెంట్ ఆఫీస్ రోడ్డు నందు మంగళవారం మేకల పరమేశ్వర రావు పార్థివదేహాన్నిమా జీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య స్థానిక తెదే పా నేతలతో కలిసి సందర్శించి పూలమాలవేసి ని వాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చే కూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు.



## దుల్కర్.. తెలుగులో ఈ స్పీడేంటి బాబు!



తెలుగు ఆడియన్స్ ని ఒక్కసారి కంటెంట్ తో మెప్పించాలే గాని ఏ భాషలోనివారైనా సరే ఇక్కడ మంచి క్రేజ్ అందుకుంటూ ఉంటారు. తమిళ హీరోలకు గత కొంతకాలంగా ఏ స్థాయిలో క్రేజ్ అందుతుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఇప్పుడిప్పుడే మలయాళం ఇండస్ట్రీలో నుంచి కూడా కొంతమంది నటీనటులకు మంచి గుర్తింపు లభిస్తుంది. ఇక దుల్కర్ సల్మాన్ అయితే ఇప్పుడు సొంత భాషలో కంటే తెలుగులోనే మంచి ఆఫర్లు అందుకుంటున్నాడు. ఒక విధంగా చెప్పాలి అంటే తెలుగులోకి వచ్చిన తర్వాతనే అతని ఆదాయం కూడా పెరిగింది. ఎందుకంటే అక్కడ సొంత భాషలో తక్కువ బడ్జెట్లో లిమిట్ పారితోషకంతో సినిమాలు చూసుకుంటూ వస్తున్న దుల్కర్ సల్మాన్ కు ఇప్పుడు తెలుగులో మాత్రం అక్కడికంటే ఎక్కువ స్థాయిలో పారితోషకం ఇచ్చి సినిమా అవకాశాలు అయితే ఇస్తున్నారు. అతని నటన హ్యాండ్సమ్ లుక్స్ తెలుగు వారికి బాగా నచ్చేసాయి. మహానటి సినిమాలో అతను నటించిన విధానం చాలా బాగా హెల్ప్ అయ్యింది. ఇక ఆ తర్వాత సీతారామం సినిమా తెలుగు జనులకు మరింత దగ్గర చేసింది. ప్రస్తుతం అతను తెలుగులోనే ముగ్గురు నిర్మాతలతో సినిమాలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ప్రస్తుతం వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. ఇటీవల అధికారికంగా క్లారిటీ కూడా ఇచ్చారు. ఆ సినిమా షేర్ మార్కెట్ నేపథ్యంలో రాబోతోంది. అలాగే మరోవైపు ఏషియన్ సునీల్ ప్రొడక్షన్లో మరో సినిమా చేసేందుకు ఒప్పుకున్నాడు. అందులో రానా కూడా మరో హీరోగా నటించబోతున్నాడు. ఇక లిస్టులో నాగార్జునకు దగ్గర బంధువైన ప్రశాంతి నిర్మాతగా రూపొందించనున్న మరో సినిమాకు దుల్కర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ సినిమాను కూడా త్వరలోనే స్టార్ట్ చేయబోతున్నారు. ఇక రీసెంట్గా మరో తెలుగు నిర్మాత సుధాకర్ చేరుకురితో కూడా దుల్కర్ సల్మాన్ సినిమా చేసేందుకు అగ్రిమెంట్ చేసుకున్నాడు. కొత్త దర్శకుడు చెప్పిన కథ అతనికి బాగా నచ్చడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఈ విధంగా కొత్తగా మూడు ప్రాజెక్టులు అయితే తెలుగు నిర్మాతలతోనే చేస్తూ ఉండడం విశేషం. ఇక ఈ సినిమాలు తమిళం మలయాళం భాషల్లో కూడా యధావిధిగా విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి.

### యూట్యూబర్ తో వివాదం, చెక్ పెట్టిన సుప్రియ..!

అక్కినేని నాగార్జున మేన కోడలు సుప్రియ యార్లగడ్డ అందరికీ పరిచయమే. హీరోయిన్ గా ఒక సినిమా చేసి, తర్వాత ఇండస్ట్రీకి దూరమయ్యారు. అయితే, ఈ మధ్యకాలంలోనే ఆమె నిర్మాతగా మారారు. ఇటీవల చాయ్ బిస్కెట్ తో కలిసి సుప్రియ బాయ్స్ హాస్టల్ అనే మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. నిజానికి ఈ మూవీ కన్నడలో విడుదలై బ్లాక్ బస్టర్ గా నిలిచింది. దీంతో ఇక్కడ కూడా రీమేక్ చేశారు. ఇక్కడికి తగ్గట్టు మార్పులు చేశారు. తెలుగులోనూ ఈ మూవీ మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే, ఒక యూట్యూబర్ ఈ మూవీ కి రేటింగ్ సరిగా ఇవ్వలేదు. దీంతో, ఆయనను చాయ్ బిస్కెట్ నిర్మాత శరత్ బెదిరించారంటూ వార్తలు వచ్చాయి. సదరు యూట్యూబర్ ని శరత్ ఇష్టం వచ్చినట్లు తిట్టాడని, నీ ఛానెల్ తీసేస్తానంటూ కూడా బెదిరించారు అని సోషల్ మీడియాలో విపరీతంగా వార్తలు వచ్చాయి. అయితే, ఈ వివాదానికి తాజాగా సుప్రియ సద్దుమణిగేలా చేశారు. ఈ మూవీ బాయ్స్ హాస్టల్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఆ సక్సెస్ మీట్ లో శరత్ కూడా పాల్గొనడంతో ఆయనను మీడియా వాళ్లు ప్రశ్నలు కురిపించారు. దానిలో భాగంగానే, మీరు యూట్యూబర్ ని బెదిరించారా అని అడగగా, దానికి సుప్రియ సమాధానం చెప్పడం విశేషం. ఆ ప్రశ్నకు తానే సమాధానం చెబుతానని ముందుకు వచ్చారు. మీడియా ప్రజలకు, నిర్మాతలకు మాధ్యమం లాంటివారన్నారు. తాము మంచి సినిమా చేసినా, దానిని ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్లేది మీడియానేనని ఆమె అన్నారు. ఇక్కడ బెదిరింపులకు తావు లేదని, ఇంక, మీడియా వాళ్లే తమను బెదిరించిన సందర్భాలు ఉన్నాయని చెప్పడం విశేషం. ఇక్కడితో, ఆ యూట్యూబర్ ని బెదిరించిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆమె చెప్పకనే చెప్పారు.

# 'ధృవ 2' సెట్స్‌పైకి!

ప్రతిభావంతుడైన దర్శకుడు మోహన్ రాజా తన బ్లాక్ బస్టర్ సినిమా తనిఒరువన్ కి సీక్వెల్ ని ప్రారంభిస్తున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనతో రామ్ చరణ్ ధృవ 2లో నటిస్తారా? అంటూ అభిమానులు ప్రశ్నించారు. తనిఒరువన్ రీమేక్ అయిన ధృవ చిత్రాన్ని సురేందర్ రెడ్డి అద్భుతంగా తెరకెక్కించారు. అందుకే ఈ సినిమా సీక్వెల్ వస్తే బావుంటుందని మెగాభిమానులు ఎంతో ఎగ్జయిట్ అవుతున్నారు. కానీ రామ్ చరణ్ ఆలోచనలు వేరొకలా ఉన్నాయని తాజాగా రివీలైంది. నిజానికి తని ఒరువన్ 2 చిత్రీకరణ ప్రారంభించక ముందే చరణ్ తో ధృవ2 కూడా సైమల్టేనియస్ గా ప్రారంభిస్తే బావుంటుందని మోహన్ రాజా భావించారట. ఈ ప్రతిపాదనను చరణ్ ముందు ఉంచినా కానీ ప్రాజెక్ట్ ఓకే కాలేదని తెలిసింది. ధృవ2లో వెంటనే



నటించే ఆలోచన లేదని దర్శకుడికి తెలిపారట. ప్రస్తుతం శంకర్- గేమ్ ఛేంజర్ పై పూర్తిగా దృష్టి పెట్టిన చరణ్ తదుపరి బుచ్చిబాబు సన సినిమాలో నటించేందుకు సన్నాహకాల్లో ఉన్నాడు. ఇది స్పోర్ట్స్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ప్రత్యేక మూవీ అని తెలిసింది. నిజానికి చరణ్ కి ఇప్పటికే విక్రమ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ వినిపించారు కానీ అది ఓకే కాలేదు. దీంతో అతడి సినిమాని చరణ్ తిరస్కరించాడు. కన్నడ ఫిలింమేకర్ నర్తన్ నుండి స్క్రిప్టలను కూడా చరణ్ తిరస్కరించాడని తెలిసింది. బృందం శుభాకాంక్షలు అదే సమయంలో మోహన్ రాజా తనిఒరువన్ 2 కాన్సెప్టను చరణ్ కి వినిపించాడు. కానీ చరణ్ తని ఒరువన్ సీక్వెల్లో నటించేందుకు ఆసక్తిగా లేనని తెలిపాడట. అయితే దీనికి కారణాలను ఇప్పుడు అభిమానులు అన్వేషిస్తున్నారు. ఆర్.ఆర్.ఆర్ తర్వాత చరణ్ ఇమేజ్ అమాంతం మారింది. ఇప్పుడు అతడు గ్లోబల్ స్టార్. పాన్ ఇండియా సినిమాలతో సత్తా చాటడం తనకు తెలుసు. తదుపరి గేమ్ ఛేంజర్ తో నిరూపించే పనిలో ఉన్నాడు. గేమ్ చేంజర్ కూడా ఆర్.ఆర్.ఆర్ తరహాలోనే లార్జర్ దేన్ లైఫ్ పాత్రతో రూపొందుతోందన్న టాక్ ఉంది. అంటే బుచ్చిబాబు సినిమా తర్వాత చేసేది ఏదైనా లార్జర్ దేన్ లైఫ్ పాత్ర అయి ఉండాలని అతడు భావిస్తున్నారనే సందేహం నెలకొంది. ఆర్.ఆర్.ఆర్ తర్వాత చరణ్ వేగం తగ్గించి తాపీగా పని చేయడానికి కారణం ఏమిటో దీనిని బట్టి అర్థం చేసుకోవాలి.

## క్రేజీ రియాలిటీ షో నుంచి తల్లీకూతుళ్లు ఔట్!



ప్రముఖ సహాయనటి సురేఖావాణి ఆమె కుమార్తె సుప్రీత బిగ్ బాస్ హౌస్‌లో చేరే అవకాశం ఉందని ఇటీవల కథనాలు వెలువడ్డాయి. సోషల్ మీడియాల్లో అసాధారణ ఫాలోయింగ్ ఉన్న ఈ తల్లీ కూతుళ్లు బిగ్ బాస్ షోని రంజింపజేస్తారని అంతా భావించారు. కానీ ఇంతలోనే ఊహించని మలుపు. తాజా సమాచారం మేరకు.. ఈ జోడీ బిగ్ బాస్ ఇంట్లో ప్రవేశించకూడదని భావించినట్టు తెలిసింది. తమకు బిగ్ బాస్ ఆఫర్ వచ్చిందన్న వాస్తవాన్ని వారు కొట్టిపారేసినప్పటికీ, హౌస్‌లోకి ప్రవేశించిన తర్వాత తమకు ఎలాంటి ఇమేజ్ వస్తుందోనని వారు ఆందోళన చెందుతున్నారని తెలుస్తోంది. ఈ రియాలిటీ షో చేసిన తర్వాత సెలబ్రెటీల చుట్టూ నెగిటివిటీ వేగంగా షేర్ అవుతుంది. అందుకే ఇలాంటి షో నుంచి దూరంగా ఉండాల నిర్ణయించుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. నిజానికి యాంకర్లలో శ్రీముఖి బిగ్ బాస్ షోలో పాల్గొంది. తనతో పాటే పలువురు యాంకర్లు బిగ్ బాస్ ఇంట్లో సందడి చేసారు. కానీ సీనియర్ యాంకర్ ఉదయభాను ఎబిగ్ బాస్ 6 హౌస్‌లో చేరాల్సి ఉంది. కానీ ఉదయభాను చివరి నిమిషంలో రియాలిటీ షో నుండి వైదొలిగింది. ఈ వారాంతంలోనే అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ 7 గ్రాండ్ లాంచ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇంటి సభ్యులు ఖరారయ్యారు. పోటీ షురూ అయింది. చివరి నిమిషంలో ఎగ్జిట్ ల గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇప్పుడు సురేఖవాణి- సుప్రీత జోడీ ఈ షో నుంచి వైదొలిగారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక సురేఖావాణి సినిమాలతో బిజీగా ఉండగా, కుమార్తె సుప్రీత నటీమణిగా పెద్ద తెర అవకాశాల కోసం తన వంతు ప్రయత్నాల్లో ఉందని తెలిసింది.

## తీవ్ర గాయాల నుంచి కోలుకుని మళ్లీ నభా గేమ్ మొదలు



2021లో మాస్ట్రో చిత్రంలో చివరిసారిగా కనిపించిన నభా నటేష్ మళ్లీ పెద్ద తెరపైకి రావడానికి సిద్ధంగా ఉంది. మహమ్మారి సమయంలో నభా చాలా గ్యాప్ తీసుకుంది. అయితే మహమ్మారీ కనుమరుగై షూటింగులు తిరిగి ప్రారంభమైనా కానీ.. ఇతర నటీనటులు షూటింగులకు వెళుతున్నా కానీ నభా నుంచి మాత్రం ఎలాంటి అప్ డేట్ రాలేదు. దీంతో అసలు నభా నటేష్ కి ఏమైంది? అంటూ ఆరాలు కొనసాగాయి. ఇంతలోనే నభా నటేష్ కి జరిగిన ప్రమాదం గురించి ముచ్చట సాగింది. ప్రమాదం తర్వాత శరీరంలో పలు చోట్ల దెబ్బలు పగుళ్ల కారణంగా నేను లాక్‌డౌన్‌ను పొడిగించాను! అని నభా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. చావు తప్పి కన్ను లొట్టపోయింది.. నేను సజీవంగా ఉన్నాను..! అని నభా తెలిపింది. ఇప్పుడు తిరిగి నటించేందుకు సిద్ధంగా ఉన్నాను... శక్తి వచ్చింది! అని కూడా నభా వెల్లడించింది. ప్రస్తుతం తెలుగు - తమిళంలో పలు ప్రాజెక్ట్‌లకు ఓకే చెప్పింది. అయితే వాటిని ఇంకా ప్రకటించలేదు. ఈ విషయంపై నభా కూడా స్పష్టతనిచ్చింది. “నేను చాలా విషయాలు వెల్లడించలేను.. కానీ నేను ఇంతకు ముందు చేయని పాత్రలను ఎంపిక చేసుకున్నాను. నన్ను నేను కొత్తగా ఆవిష్కరించుకోవాలని చూస్తున్నాను.. కమర్షియల్ స్పేస్‌లో కూడా ఆకట్టుకుంటాను. నేటితరం నటీమణులు స్వర్ణయుగంలో ఉన్నామని నేను భావిస్తున్నాను. దర్శకుల క్రియేటివిటీ మాకు ఇచ్చే పాత్రలకు ధన్యవాదాలు”అని నభా ఆనందం వ్యక్తం చేసింది.

## విజయ్ చేతిలో చెయ్యేసి.. ఏంటి మ్యాటర్?

విజయ్ దేవరకొండ నెక్స్ట్ మూవీ ఖుషి సెప్టెంబర్ 1వ తేదీన గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇక రిలీజ్ టైం దగ్గర పడుతున్న కొద్ది ప్రమోషన్స్ డోస్ కూడా పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటివరకు సినిమాకు సంబంధించిన టీజర్ ట్రైలర్ పోస్టర్స్ అలాగే సాంగ్స్ కూడా పాజిటివ్ వైబ్రేషన్స్ అయితే క్రియేట్ చేశాయి. ఇక ఇప్పుడు విజయ్ సోషల్ మీడియాలో ఎక్కువగా హడావిడి చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ప్రతి పోస్ట్ కూడా హాట్ టాపిక్ గా నిలిచేలా ఏదో ఒక పాయింట్ లో అయితే హైలెట్ చేస్తున్నారు. ఇక మరోవైపు సమంత కూడా సోషల్ మీడియాలోనే సినిమాకు కావలసినంత పాజిటివ్ వైబ్రేషన్స్ అయితే క్రియేట్ చేస్ ప్రయత్నం అయితే చేస్తుంది. ఇక సెన్సిటివ్ యాంగిల్ లో కూడా ఈ సినిమా గురించి రకరకాల గాసెప్స్ అయితే పుట్టుకొస్తున్నాయి. ఇక వాటి సంగతి పక్కన పెడితే ఇప్పుడు విజయ్ దేవరకొండ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలతో మరికొంత క్యూరియాసిటీని పెంచేశాడు. విజయ్ మరొకరి చేతిలో చేయి పెట్టి ఉన్న ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. అలాగే విజయ్ ఇలా వ్రాశాడు, “చాలా జరుగుతున్నాయి కానీ ఇది నిజంగా ప్రత్యేకమైనది - త్వరలో ప్రకటిస్తాను.” అంటూ వివరణ ఎవ్వటం వైరల్ అవుతోంది. ఇన్‌స్టా కథకు విజయ్ వ్యక్తిగత జీవితానికి ఏమైనా సంబంధం ఉందా? ఇది అతని కొత్త ప్రాజెక్ట్ లేదా బ్రాండ్ ఎండార్స్‌మెంట్ గురించినా? లేక ప్రచార వ్యూహమా? అనే సందేహాలు పుట్టుకొస్తున్నాయి. ఇన్‌స్టా స్టోరీ విజయ్ దేవరకొండ ప్రేమ జీవితానికి నిదర్శనమని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మరి విజయ్ ఈ విషయంలో ఎలాంటి క్లారిటీ ఇస్తాడో తెలియాలి అంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ప్రస్తుతం విజయ్ ఖుషి సినిమా ప్రమోషన్స్ తో చాలా బిజీగా ఉన్నాడు. ఇక ఈ సినిమా హడావిడి ముగిసిన తర్వాత సెట్స్ ఉన్న మరో రెండు సినిమాలతో మరింత బిజీ కానున్నాడు. దిల్ రాజు ప్రొడక్షన్లో పరుశురామ్ దర్శకత్వం వహించే సినిమా చేస్తున్న విజయ్ అలాగే గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో కూడా మరొక సినిమా చేస్తున్నాడు.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES “D.NO : 3-88, “C/O CHANDRA THEATER,“ GOSALA VILLAGE, “MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151.“MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.